



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 352 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 23 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-




# రూల్స్ అతిక్రమిస్తే తాట తీస్తా..!

*రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు ఎంత అవసరమో.. కంపెనీలు భద్రతా ప్రమాణాలు పాటించడం అంటే అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. అనకాపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై జిల్లాకు చెందిన అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రమాదకరం చాలా బాధాకరమని, దురదృష్టకరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఎసెన్సియా ఫార్మా రెడ్ కేటగిరీ పరిశ్రమని, ఈ ప్రమాదంలో17మంది చనిపోయారన్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద చెక్కులు ఇవాళే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పరిహారాన్ని కంపెనీ ద్వారానే చెల్లిస్తున్నామన్నారు.*




**అచ్యుతాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** వేపర్ క్లౌడ్ ఎక్స్ ప్లో జన్ కారణంగా ప్రమాదం జరిగిందన్నారు. కంపెనీ సరైన ఎస్‌వోపీ ఫాలో అవ్వలేదని స్పష్టమవుతుం దన్నారు. సరైన భద్రతా చర్యలు తీసుకోలేదని, పరిశ్రమలు తప్పులు చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో చూశామన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు,

**మిగతా 2లో..**



### అచ్యుతాపురం పేలుడుపై

## ప్రధాని మోదీ ఆరా

### ఎక్స్‌గ్రేషియా ప్రకటన



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురంలో గల ఫార్మా సెజ్‌లో సంభవించిన ఘోర ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. ఇప్పటివరకు 18 మంది మరణించారు. 50 మందికిపైగా కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఉన్న ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో బుధవారం మధ్యాహ్నం ఈ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఈ కంపెనీలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఆ వెంటనే మంటలు చెలరేగాయి. ప్రమాదం సంభవించిన

**మిగతా 2లో..**

### టార్గెట్

## జమ్మూ కాశ్మీర్

### కాంగ్రెస్ బిగ్ ప్లాన్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది జమ్మూ కాశ్మీర్. దశాబ్ద కాలం తరువాత ఆ కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను సైతం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవలే విడుదల చేసింది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు.. 90. తొలి దశలో పుల్వామా, అనంత్‌నాగ్, షోపియాన్, కుల్గాం, రాంబన్, కిష్త్వార్, దోడా జిల్లాల్లో 24 స్థానాలకు సెప్టెంబర్ 18వ తేదీన ఓటింగ్ జరుగనుంది. గందర్‌బాల్, శ్రీనగర్, బుద్గాం, పూంఛ్, రియాసి, రాజౌరి జిల్లాల్లో గల 26 స్థానాలకు సెప్టెంబర్

**మిగతా 2లో..**

### మన గ్రామాలను మనమే


## పరిపాలించుకుందాం

**గ్రామ సభల్లో యువత, మహిళలు పాల్గొనాలి.. పారదర్శక, జవాబుదారీ పాలనకు ఇదే నిదర్శనం**

**ఉపాధి, జల్ జీవన్ మిషన్ అవకతవకలపై దృష్టి**

**సామాజిక తనిఖీ విభాగానికి పోలీస్ అధికారిని హెడ్‌గా పెడతాం**

**గ్రామాల్లో నీటి పరిస్థితిపై 16 అంశాలతో సర్వేలు జరుగుతున్నాయి: పవన్ కల్యాణ్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలోనే మొదటిసారి రాష్ట్రంలోని మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను శుక్రవారం ఒకేసారి నిర్వహిస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ సభల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలో చేయాల్సిన పనులపై చర్చిస్తాం. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నాం. ఈ సభల్లో గ్రామాల్లో ఉపాధి

**మిగతా 2లో..**

### వక్ఫ్ బిల్లుపై తేల్చేసిన జగన్

## బీజేపీతో కయ్యానికి రెడీ..!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటైన వక్ఫ్ బోర్డులో మార్పులు చేయడంతో పాటు వక్ఫ్ ఆస్తుల యాజమాన్య హక్కులు తేల్చే లక్ష్యంతో ఎన్డీయే సర్కార్ లోక్ సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు ఆదిలోనే చుక్కెదురైంది. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో చేసేది లేక జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది. అయితే ఈ బిల్లును వ్యతిరేకించిన విపక్షాల్లో వైసీపీ కూడా ఉంది. ఇవాళ ముస్లిం పెద్దలతో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్ వక్ఫ్ బిల్లుపై తమ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. ఇవాళ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ముస్లిం నాయకులతో సమావేశమైన వైసీపీ అధినేత జగన్ వక్ఫ్ చట్టంతో పాటు ఇతర సమస్యలపైనా వారితో చర్చించారు. ముస్లిం మైనారిటీల సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రత్యేక దృష్టి పెట్టిందని వారికి జగన్ గుర్తుచేశారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ప్రతి అంశంపై తమ పార్టీ తొలి నుంచి అండగా నిలిచిందని జగన్ తెలిపారు. వైసీపీ తప్పకుండా ముస్లింల వెంట నడుస్తుందని, వక్ఫ్ బిల్లుపై వారు ప్రస్తావిస్తున్న అన్ని అంశాలను తమ పార్టీ ఎంపీలు పార్లమెంటులో లేవనెత్తుతారని జగన్ హామీ

**మిగతా 2లో..**

## ఇక ప్రజాసేవే లక్ష్యం

### 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ పార్టీ పతాకం, పాట ఆవిష్కరణ



**చెన్నై:** 'ఇప్పటి వరకూ మనకోసం మనం కష్టపడ్డాం. ఇకపై రాష్ట్ర ప్రజల కోసం కూడా పాటుపడదాం' అంటూ ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ అధినేత విజయ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఈసీఆర్ పనయూరులో వున్న పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని, పాటను ఆవిష్కరించిన విజయ్.. నేతలనుద్దేశించి ప్రసంగించారు. పార్టీ నేతలు, కార్యకర్తలంతా

**మిగతా 2లో..**

## మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి



**నారా లోకేశతో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ**
**మంత్రి నారా లోకేశను కలిసిన కోట్ల దంపతులు**

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** డోన ప్రాంతంలో మైనింగ్ గనులు ఎక్కువగా ఉన్నందు వల్ల అక్కడ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డోన ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దంపతులు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ ను కోరారు. గురువారం ఉండ వల్లిలోని

**మిగతా 2లో..**

## సీఎం చంద్రబాబుకు కెఏ పాల్ స్ట్రాంగ్ వార్నింగ్?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎన్నికలు అవినీతి మయంగా జరిగాయని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో ఈవీఎంల ట్యాంప రింగ్ జరిగిందని చెప్పారు. 1,800 బూత్‌లలో తమ ఓట్లు ఎలా మిస్సయ్యాయో ఆధారాలతో చెప్పానని తెలిపారు. తమ ఫ్యామిలీ నుంచి 25 మంది ఓట్లు వేస్తే రెండే చూపించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ ఈవీఎంల ద్వారా ఎన్నికలు జరిగితే దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయిన ట్లేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవీఎంలు వాడిన 50 దేశాలు ఇప్పుడు బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. ఏపీలో ఎన్నికలు రద్దు చేయాలని, మళ్లీ ఎన్నికలు జరిపించాలని

**మిగతా 2లో..**

### మమత బెనర్జీ సంచలన

## నిర్ణయాలు



**కోల్‌కత :** కోల్‌కతలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దుమారం రేపుతోంది. రోజులు గడుస్తున్నప్పటికీ దీని తీవ్రత ఏ మాత్రం తగ్గట్లేదు. మరింత పెరుగుతూనే ఉంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ దారుణానికి వ్యతిరేకంగా డాక్టర్లు, మెడికోలు చేపట్టిన నిరసన ఉధృతమౌతున్నాయి. ఈ నెల 9వ తేదీన ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో జూనియర్ డాక్టర్ ఒకరు మృతదేహమై కనిపించిన విషయం తెలిసిందే. శరీరంపై దుస్తులు లేని స్థితిలో ముఖం, చేతులపై తీవ్ర గాయాలతో మృతదేహం లభ్యమైంది. హత్య చేయడానికి ముందు ఆమె గ్యాంగ్‌రేప్‌కు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయాన్ని

**మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## రూల్స్ అతిక్రమిస్తే

తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ప్రకటించామన్నారు.

**భద్రత లోపాలు :** కంపెనీలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపించాయని చంద్రబాబు తెలిపారు. గడిచిన 5 ఏళ్ల లో ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో 119 ప్రమాదాలు జరిగాయని, 120 మంది మృతి చెందారన్నారు. నాలుగేళ్ల క్రితం ఎల్‌జి పాలిమర్స్ ఘటనలో విషవాయువులు లీకయ్యాయన్నారు. అంత తీవ్రత ఉన్న విషవాయువు కానప్పటికీ ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటనలో హైపవర్ కమిటీ వేసినా.. పటిష్ట చర్యలు తీసుకోలేదన్నారు.

**హై పవర్ కమిటీ :** అచ్యుతాపురం ఎసెన్సియా ఫార్మా కంపెనీ ఘటనపై హై పవర్ కమిటీ వేస్తున్నామని చంద్రబాబు నాయుడు తెలిపారు. పరిశ్రమలతో పాటు ప్రజల భద్రత ముఖ్యమన్నారు. రెడ్ కేటగిరి పరిశ్రమలు తప్పకుండా సేఫ్టీ అడిట్ జరిపించాలని సీఎం హెచ్చరించారు. పరిశ్రమల నిర్వహణపై ఒక ఎంక్వైరీ కమిటీని వేస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా పరిశ్రమలను లూటీ చేశారని.. ఆ కారణంగానే ప్రమాదాలు ఎక్కువయ్యాయన్నారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తప్పవన్నారు. బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. అధికారుల అలసత్వంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కంపెనీ యాజమాన్యం ఇప్పటివరకు అందుబాటులో లేకుండా పోయిందని చెప్పారు. పరిశ్రమలు రావాలి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని.. అంతకంటే ముందు భద్రత చాలా ముఖ్యమన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు మూకుమ్మడిగా కంపెనీల్లో తనిఖీలు చేయాలన్నారు. పరిశ్రమల్లో తనిఖీల తర్వాత నివేదికలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ప్రధాని మోదీ ఆరా

సమయంలో కంపెనీలో సుమారు 400 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు చెబుతున్నారు. ఏడుమందికి పైగా కార్మికులు సంఘటన స్థలంలోనే దుర్మరణం పాలయ్యారు. పేలుడు ధాటికి కార్మికుల మృతదేహాలు ఛిద్రం అయ్యాయి. చెల్లాచెదురు అయ్యాయి. పేలుడు ధాటికి ఈ కంపెనీ కప్పు పైభాగం కింద పడటం వల్ల పలువురు కార్మికులు దాని కింద చిక్కుకున్నారు. గాయపడ్డ వారి హాహాకారాలతో ఘటనా స్థలం అంతా భీతావహంగా మారింది. ఈ దుర్ఘటనపై గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. రియాక్టర్ పేలుడు ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మరణించడం పట్ల వైఎస్‌ఆర్సీపీ అధినేత, వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతిని గురయ్యారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. గతంలో తమ ప్రభుత్వం ఎల్జీ పాలిమర్స్ బాధితులను ఆదుకున్న తరహాలోనే ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన పోలెండ్ పర్యటనలో ఉన్నారు. అక్కడి నుంచే ఈ ఘటన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన తనను కలిచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు ప్రధాని మోదీ. గాయపడ్డ వారికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గాయపడ్డ వాళ్లంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జమ్మూ కాశ్మీర్

25న రెండో దశలో పోలింగ్ ఉంటుంది. అక్టోబరు 1వ తేదీన చివరి దశలో బండీపొర, కుప్వారా, బారాముల్లా, ఉధంపూర్, జమ్మురీ, సాంబా, కథువా జిల్లాల్లో 40 సీట్లల్లో పోలింగ్ షెడ్యూల్ అయింది. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, అప్నీ పార్టీ, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ, సీపీఎం ఈ ఎన్నికల బరిలో నిల్చోనున్నాయి. మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 74 జనరల్, ఏడు ఎస్సీ, తొమ్మిది ఎస్టీ అభ్యర్థులకు రిజర్వ్‌డ్ స్థానాలు. మొత్తం 87,09,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 44,46,000 వేల మంది పురుషులు, 42, 62,000 మంది మహిళలు ఉన్నారు. 3.71 లక్షల మంది మొదటి సారిగా ఓటు వేయనున్నారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది ప్రతిపక్షాల ఉమ్మడి సంకీర్ణ కూటమి ఇండియా. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో అంచనాలకు మించి సత్తా చాటింది. అయిదు లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ, ఇండియా భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ రెండు చొప్పున సీట్లల్లో విజయం సాధించాయి. ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. ఈ పట్టును నిలుపుకోవడానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు పన్నుతోంది. ఇందులో భాగంగా శ్రీనగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్.. ఇతర సీనియర్ నాయకులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ప్రసంగించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలందరూ సొంత కుటుంబ సభ్యుల్లాంటి వారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో మొట్టమొదట జమ్మూ కాశ్మీర్‌కు రావాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. దేశ చరిత్రలో స్వాతంత్ర్యం అనంతరం అనేక కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్రాలుగా ఆవిర్భవించాయని, జమ్మూ కాశ్మీర్ మాత్రం రాష్ట్ర హోదా నుంచి కేంద్ర పాలిత ప్రాంతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమాధికారంలో జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కేంద్ర పాలిత ప్రాంతానికి మళ్లీ రాష్ట్ర హోదాను తీసుకుని రావాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ చెప్పారు. జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యం ముఖ్యమని తాము భావిస్తోన్నామని, యావత్ దేశానికి ఈ సందేశాన్ని ఇవ్వాలనే ఉద్దేవంతోనే తాము ఇక్కడ సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.

## నిర్ణయాలు

పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో సైతం ధృవీకరించారంటూ కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటన యావత్ దేశాన్ని కదిలించింది. ఈ కేసును పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం.. సీబీఐకి అప్పగించింది. రంగంలో దిగిన సీబీఐ అధికారులు పలువురిని అరెస్ట్ చేశారు. దోషులకు మరణశిక్ష విధించాలంటూ ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్వయంగా రోడ్డెక్కారు. ఈ అత్యాచారం, హత్యోదంతానికి నిరసనగా మెడికోలు, జూనియర్ డాక్టర్లు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కొవ్వొత్తుల ప్రదర్శనలను నిర్వహించారు. మమత బెనర్జీ ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. దోషులు ఎంతటి వాళ్లయినా వదలకూడదంటూ పట్టుబట్టారు. ఈ పరిస్థితుల మధ్య పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మెట్టు దిగారు. ఆర్జీ కార్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌కు షాక్ ఇచ్చారు. నేషనల్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ప్రిన్సిపల్‌గా ఆయన నియామకాన్ని రద్దు చేశారు. ఆయనకు ఎక్కడా పోస్టింగ్ కూడా ఇవ్వలేదు. మహిళా డాక్టర్ అత్యాచారం, హత్యకు గురైన సమయంలో ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్.. సందీప్ ఘోష్. ఈ ఉదంతంలో ఆయనకూ ప్రమేయం ఉందని, నిందితులతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు. సీబీఐ ఆయనను విచారిస్తోంది. ఈ ఘటన తరువాత ఆయనను నేషనల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బదిలీ చేసింది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం. దీనిపైనా తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. సీబీఐ విచారణను ఎదుర్కొంటోన్న నిందితుడికి మళ్లీ పోస్టింగ్ ఇవ్వడం పట్ల బెంగాలీయులు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు. దీనితో ఆయన బదిలీ, నియామకాన్ని రద్దు చేసింది. అదే సమయంలో పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీల ప్రిన్సిపల్స్ బదిలీలను చేపట్టిందక్కడి ప్రభుత్వం. ఆర్జీ కార్ మెడికల్ సూపరింటెండెంట్ కమ్ వైస్ ప్రిన్సిపల్‌గా బాంకురా సమ్మిళన్ మెడికల్ కాలేజీ ఎంఎస్‌వీపీ డాక్టర్ సప్తర్షి ఛటర్జీని నియమించింది. సైకాలజీ విభాగం ప్రొఫెసర్‌గా డాక్టర్ బుల్‌బుల్ ముఖోపాధ్యాయ నియమితులయ్యారు.

## పరిపాలించుకుందాం

హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేస్తారు. శుక్రవారం నిర్వహించే గ్రామ సభలను తూతూ మంత్రంగా కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివృద్ధిపై నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. 'మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం' అనేలా వీటి నిర్వహణ ఉంటుంది' అని పవన్ అన్నారు.

**నిధుల దుర్వినియోగం :** 'ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో రూ.40,579 కోట్లు నిధులు వచ్చాయి. గ్రామీణాభివృద్ధి కోసం ఈ నిధులను సక్రమంగా వాడి ఉంటే దాని ఫలాలు కనిపించేవి. కానీ ఆ నిధులను ఇష్టానుసారం ఖర్చు చేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీల ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. 2014-19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల ఆదాయం రూ.240కోట్లు ఉంటే 2019-23 సంవత్సరాల్లో కేవలం రూ.170 కోట్లే వచ్చింది. క్షేత్రస్థాయిలో పంచాయతీల ఆదాయం తగ్గిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణం. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తోంది. ఆయ గ్రామాల ప్రత్యేకతలను గ్రామ సభల్లో గుర్తించి, నిర్ణయించి వాటిని ప్రమోట్ చేయాలని భావిస్తున్నాం. తయారు చేసే విశిష్టమైన వస్తువులు, ఆహార పదార్థాలను ఎగుమతులు చేసి సంపద సృష్టించే మార్గాలను అన్వేషిస్తాం' అని పవన్ అన్నారు. 'పంచాయతీల్లో చాలా భూమి నిరుపయోగంగా ఉంటోంది. దాన్ని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలి. స్వచ్ఛ భారత్‌ను మరో మెట్టు ఎక్కించేలా గ్రామ పంచాయతీల్లో ఓ ప్రణాళిక ప్రకారం ఎక్కడా చెత్త లేకుండా క్లీన్, గ్రీన్ గ్రామాలుగా తయారు చేసేలా దృష్టి పెడుతున్నాం. పంచాయతీలకు సంబంధించి వృథాగా ఉన్న స్థలంలో కలప మొక్కలను పెంచాలని భావిస్తున్నాం. గ్రామాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేసే ఆలోచన చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులను పర్యవేక్షించాల్సిన, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన సామాజిక తనిఖీ విభాగం సక్రమంగా పని చేయలేదు. ఆ విభాగానికి కూడా పోలీస్ అధికారిని హెడ్‌గా పెట్టాలని ఆలోచిస్తున్నాం. పంచాయతీల్లో పెండింగ్‌లో ఉండిపోయిన రూ.2వేల కోట్ల నిధులను కూటమి ప్రభుత్వంలో విడుదల చేశాం. మెటీరియల్ కాంపోనెంట్ గ్రాంట్‌ను త్వరలోనే ఇస్తాం.'

**అచ్యుతాపురం ఘటన దురదృష్టకరం..**

అచ్యుతాపురం ఘటనపై పవన్ స్పందిస్తూ.. 'ఎసెన్షియా సంస్థలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. వరుసగా పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎసెన్షియా ఫ్యాక్టరీలో రక్షణ చర్యలు చేపట్టకపోవడంలో పరిశ్రమకు చెందిన ఇద్దరు యాజమానులు మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలు కూడా ఓ కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. ఫ్యాక్టరీలో సేఫ్టీ అడిట్ చేయడంపై దృష్టి పెడతాం. సేఫ్టీ ఆడిట్ అంటే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి ఉంది. వారితో ఒకసారి కూర్చొని మాట్లాడి, తీసుకుంటున్న రక్షణ చర్యలను వివరించాలని కోరతాం. పరిశ్రమల్లో రక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెడతా. ఈ నెల చివర్లో విశాఖలో ప్రత్యేకంగా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తాను. పరిశ్రమల కాలుష్యం మీద నిరంతర నిఘా ఉండేలా, ప్రమాదాలను పూర్తిగా అరికట్టేలా శాశ్వత పరిష్కారం చూడాలి' అని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

**నేడు కోనసీమ జిల్లాకు సీఎం.. గ్రామ సభలో పాల్గొననున్న చంద్రబాబు**

సీఎం చంద్రబాబు శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. పంచాయతీ గ్రామ సభలో పాల్గొనే నిమిత్తం ఆయన అక్కడకు వెళ్తున్నారు. జిల్లాలోని కొత్తపేట మండలం వానపల్లి పంచాయతీలో జరిగే గ్రామసభలో సీఎం పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన వివిధ అంశాలపై మాట్లాడతారు.

**గ్రామ సభల్ని విజయవంతం చేయాలి: పల్లా**

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం జరిగే గ్రామ సభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ కోరారు. 'పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం ద్వారా ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించనుంది. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. గ్రామ సభల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి' అని పల్లా సూచించారు.

## బీజేపీతో కయ్యానికి రెడీ..!

ఇచ్చారు. పార్లమెంటు సంయుక్త కమిటీలో సభ్యుడిగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకుని, మీ అన్ని అభ్యంతరాలను పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తారని జగన్ ముస్లిం నేతలకు తెలిపారు. వక్ఫ్ భూముల్లో దాదాపు 70 శాతానికి పైగా కబ్జాలో ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో రూపొందించిన నిబంధనల ద్వారా తమ భూములు తమకు దక్కకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని జగన్‌తో భేటీలో ముస్లిం నాయకులు తెలిపారు. కొత్త వక్ఫ్ బిల్లును మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందన్న వారు, ఆ బిల్లును వైసీపీ వ్యతిరేకించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించడం వల్లనే, కేంద్రం దాన్ని జేపీసీకి పంపిందని గుర్తు చేశారు.

## ఇక ప్రజాసేవే లక్ష్యం

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సంతోషకరమైన రోజు ఈ పతాకావిష్కరణ అని అన్నారు. ఫిబ్రవరిలో పార్టీని ప్రారంభించిన తాను.. ఇప్పటికే రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించినట్లేనన్నారు. తన హృదయంలో చెరగని ముద్రవేసుకుని వేసుకున్న అభిమానులు, నేతలు, కార్యకర్తల ముందే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా వుందన్నారు. ఈ పార్టీ పతాకం రూపొందడం వెనుక ఎంతో చరిత్ర వుందని, దాని గురించి మరో రోజు ప్రకటిస్తానన్నారు. ఇప్పుడు ఆవిష్కరించింది కేవలం పార్టీ పతాకం మాత్రమే కాదని, తమిళనాడు భావి తరాలకు అందించే విజయమని వ్యాఖ్యానించారు. ఈ పతాకం ఇంటింటా ఎగరాలని, తద్వారా అందరికీ మంచే జరుగుతుందని విజయ్ పేర్కొన్నారు. యువతలో ఎంతో క్రేజ్ వున్న హీరో విజయ్.. పార్టీ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహిస్తారంటూ భావించిన రాజకీయ వర్గాల అంచనాలకు భిన్నంగా సాదాసీదాగా, కొద్దిమంది మధ్యలో ఈ కార్యక్రమం ముగిసింది. ఫిబ్రవరిలో పార్టీని స్థాపించిన విజయ్.. 2 కోట్ల మంది సభ్యుల్ని చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే. అంతేగాక సెప్టెంబరు 22వ తేదీన విల్లుపురం జిల్లా విక్రవాండిలో తొలి మహానాడును ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పార్టీ పతాకాన్ని, పాటను పనయూరులోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు విజయ్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి 300 మందికి మాత్రమే ఆహ్వానం అందింది. విజయ్ తల్లిదండ్రులైన శోభ, ఎస్ఏ చంద్రశేఖర్ కూడా ఉదయం 8.45 గంటలకే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. విజయం పార్టీ స్థాపించిన తరువాత వారు ఆ కార్యాలయానికి రావడం ఇదే ప్రథమం. వారికి పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ స్వాగతం పలికారు. నీలాంగరైలో వున్న తన నివాసం నుంచి 8.55 గంటలకు బయలుదేరిన విజయ్.. 9.20 గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. తెల్ల చొక్కా, చందనం రంగు ప్యాంట్ ధరించిన విజయ్.. కార్యాలయంలోకి రాగానే తన తల్లిదండ్రులకు, పార్టీ నిర్వాహకులకు నమస్కరిస్తూ కూర్చున్నారు. బుస్సీ ఆనంద్ స్వాగతోపన్యాసం అనంతరం. వేదిక ఎక్కిన విజయ్.. పార్టీ నేతల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు. వేదిక వెనుకవైపున్న తెరపై పార్టీ పాట వీడియో ప్రదర్శించారు. అనంతరం విజయ్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి భారీగా విజయ్ అభిమానులు తరలివచ్చారు. వారంతా పార్టీ కార్యాలయం వెలుపలే ఉండడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కింద,పైనా ఎరుపు, మధ్యలో పసుపు రంగు.. పసుపురంగు మధ్యన రెండు ఏనుగులు ఘీంకరిస్తుండగా, వాటి నడుమ వాగైపుష్పం (దొరిసేన పుష్పం).. చుట్టూ 23 నక్షత్రాలతో పతాకం రూపొందింది.

గుంకీలతో: విజయ్ ఆవిష్కరించిన తమిళగ వెట్రి కళగం పార్టీ పాట ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది. నేపథ్యంలో యుద్ధ సన్నివేశాలతో కూడిన 4.30 నిముషాల నిడివిగల ఈ పాట.. అందరినీ ఆకట్టుకుంటోంది. యజమానులను కూర్చోబెట్టుకున్న కొన్ని మదపుటేనుగులు ప్రజల్ని తొక్కివేస్తుండగా, రెండు గుంకీ ఏనుగులు వాటిని హతమార్చి, ప్రజల్ని రక్షించేలా దృశ్యాలను చిత్రీకరించారు. అలాగే విజయ్ మిగిలిన పార్టీలను అణచివేసి ప్రజల్ని సంరక్షిస్తాడనే భావం వచ్చేలా రూపొందించారు.

వాగై పుష్పం ప్రత్యేకతలెన్నో : విజయ్ పార్టీ పతాకంలో ఉన్న దొరిసేన పుష్పం ఎన్నో ప్రత్యేకతలు కలిగి వుంది. సంగకాలంలో యుద్ధంలో విజయం సాధించిన రాజులు.. తమ గెలుపు చిహ్నంగా ఈ పుష్పాన్ని ధరించి సంబరాలు జరుపుకునేవారని చరిత్ర చెబుతోంది. యుద్ధంలో గెలిచిన పురుషులు తమ విజయానికి ప్రతీకగా ఈ పుష్పాన్ని మెడలో వేసుకునేవారని, అదే మహిళలైతే చెవిదుద్దులుగా ధరించేవారు. ఈ పుష్పం దక్షిణాసియాలో లభిస్తుంది. తమిళనాడులో ఇది బహు అరుదు. ఎడారుల్లో పెరిగే మొక్క ఇది. మంచి వాసన కలిగిన ఈ పుష్పం లేత పసుపు, తెలుపు రంగులో ముద్దగా ఉంటుంది.

## మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

సీఎం నివాసంలో మంత్రి నారా లోకేశను కోట్ల దంపతులు కలిసి డోన నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. డోన, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో డోలమైట్, లైమ్‌స్టోన, గ్రానైట్, వైట్‌సేల్, స్క్వార్ట్జ్, నాపరాతి గనులు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమంది కార్మికులు వాటి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నా రని వివరించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు డోన ప్రాంతంలో మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశను ఎమ్మెల్యే కోట్ల కోరారు. అలాగే హార్టికల్చర్ టర్మినల్ మార్కెట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూని ట్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనికి మంత్రి నారా లోకేశ సానుకూలంగా స్పందించి డోన నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు కెఏ పాల్ స్ట్రాంగ్ వార్నింగ్?

అన్నారు. శ్రీ భరత్ పేరు వైజాగ్‌లో ఎవరికీ తెలియదని ఆయ నకు ఓట్లు ఎలా పడ్డాయని నిలదీశారు. చంద్రబాబును అమెరికా రావాలని తాను కోరానని, అక్టోబర్ 2న సమ్మిట్ పెడదామని చెప్పా నని అన్నారు. ఏపీ ఖజానా లో డబ్బులు లేవంటున్నా రని, తనతో కలిసి రావా లని, అప్పులు తీరుద్దాం, ఉద్యోగాలు సృష్టిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇదే తన చివరి వార్నింగ్ అని, ఛలో అంటే జనాలు తనతో వచ్చి ధర్నా లు చేయాలని అన్నారు. చంద్రబాబు నాయుడికి డెడ్ లైన్ ఇస్తున్నానని, వారం రోజుల్లోగా తనను కలవ కపోతే, అక్టోబర్ 2 వ తేదీ లోగా అమెరికా రాకపోతే తాను తీసుకునే చర్యలు ఎలా ఉంటాయో దేవుడే నిర్ణయిస్తాడని హెచ్చరించారు.

## విశాఖలో కామన ధర్నా



**మండపేట టౌన్ న్యూస్ :** ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం విశాఖపట్నంలోని డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యా లయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిండెన్ బర్గ్ రిపోర్ట్ ద్వారా బహిర్గతమైన అదానీ కుంభకోణం పై బిజెపి ప్రభుత్వ మౌన వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో సెబీ వ్యవహరిస్తున్న తీరుకు నిరసన చెపట్టినట్లు చెప్పారు. విశాఖపట్నం ఎమ్.వి.పి కాలనీ గల ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈ.డి.) ఆఫీస్ ఎదుట ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో తను పాల్గొన్నానని తెలిపారు. అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జె.పి.సి.) దర్యాప్తు చేయాలన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జరగనున్న ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వున్న కాంగ్రెస్ శ్రేణులు హాజరైనట్టు తెలిపారు.

### కొత్తపేట నియోజక వర్గం వానపల్లి గ్రామంలో

## ముఖ్యమంత్రి చంద్రబాబు రాకా

**సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్వేక్షిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంతో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు తనదైన శైలిలో దూసుకుపోతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ఈ తరుణంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం వానపల్లి గ్రామంలో ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానన్నాడు.రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామసభ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వానపల్లి వేదికగా ప్రారంభించనున్నారు దీనికి ఆ గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు, టీడిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నత అధికారులు పర్యటనను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికార యంత్రాంగం, కూటమి నేతలు భారీ ఏర్పాట్లను చేపట్టారు.

### బండారు సచిన్ ఆధ్వర్యంలో

## మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట సత్య చంద్ర థియేటర్ వద్ద జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తనయుడు బండారు సచిన్ ఆధ్వర్యంలో మెగా అభిమానులు వేడుకలు నిర్వహించారు.చిరంజీవి అనే పేరు చిన్న పెద్ద తేడా లేకుండా తెలుగువారందరికీ ఒక ఎమోషన్ అని స్వయంకృషితో ఉన్నత స్థానానికి ఎదగాలి అనుకునే వారికి ఆయన ఒక ఇన్స్పిరేషన్ అని ఈ సందర్భంగా బండారు సచిన్ వ్యాఖ్యానించారు.మెగాస్టార్ తెలుగు వెండి తెరపై సృష్టించిన రికార్డులన్నీ ఒక ఎత్తు అయితే ఇంద్ర సినిమాతో సృష్టించిన రికార్డులు మరొక ఎత్తు అని ఆయన అన్నారు.ఇంద్ర రిలీజ్ సందర్భంగా మరొకసారి రికార్డులు క్రియేట్ చేయడం ఖాయమన్నారు.అనంతరం అభిమానుల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సత్య కిషోర్ బాధ్యతలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వై సత్య కిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గురువారం కోరుకొండ స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సత్య కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం నుండి బదిలీలపై కోరుకొండ విచ్చేశారు. ఈయనకు కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్,గోకవరం ఎస్సై పవన్ కుమార్, సర్కిల్ సిబ్బంది తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్య కిషోర్ మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో గంజాయి, జూదం కోడిపందాలు గుండా వంటి అసంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు తీసుకుంటానన్నారు.

# ఎడిటర్ వాయిస్

## తిరోగమన చర్య

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టుగా ఉంది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తాజా చర్య! కోల్‌కతాలోని ఆర్‌జి కార్ ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న మహిళా డాక్టర్‌పై జరిగిన అమానుష కాండ గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆగస్టు తొమ్మిదవ తేదీన ఆ దారుణం జరిగినప్పటికీ ఇంత వరకు నేరస్తులెవరో తేలలేదు. మరోవైపు దేశ వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రమౌతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం సూమోటోగా ఈ కేసును విచారణకు తీసుకుంది. విచారణ ప్రారంభించిన మొదటి రోజే 'మరో అత్యాచారమో హత్యో జరిగేంతవరకు చూస్తూ ఊరుకోవాలా..?' అని ప్రశ్నించింది. ఈ పరిణామాలన్నీ మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టాయి. దీంతో నష్ట నివారణ చర్యల్లో భాగంగా మహిళల పనిగంటలు తగ్గించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'సాధ్యమైనంత వరకు మహిళలకు రాత్రి డ్యూటీని నివారించాలి' అని మార్గదర్శకాలను జారీ చేసింది. భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నప్పటికీ ఆచరణలో ఇది మహిళల ఉపాధి అవకాశాలపై గొడ్డలి వేటుగా మారనుంది. మహిళలకు అరకొరగా ఉన్న ఉపాధి అవకాశాలను సైతం ఈ నిర్ణయం గండి కొడుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అందుకే, మమతా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తిరోగమన చర్య. మభ్య పెట్టే ఈ తరహా విధానాలకు బదులు అసలైన రక్షణ చర్యలు తీసుకోవాలి. నయా ఉదారవాద, ఆర్థిక విధానాల ఫలితంగా కుటుంబంలోని భార్య, భర్త ఇద్దరూ పనిచేస్తే తప్ప పూట గడవని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అనివార్యంగా మహిళలు కూడా ఏదో ఒక పనిచేయాల్సి వస్తోంది. కోల్‌కతా వంటి మహానగరంలో వైద్య ఆరోగ్య రంగంతో పాటు, గిగ్ వర్కర్లు, ఫ్యాక్టరీలు, కాల్ సెంటర్లు, హెూటళ్లు, పారిశుధ్య కార్మికులుగా లక్షలాది మంది మహిళలు పనిచేస్తున్నారు. ఆటో డ్రైవర్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. విధి నిర్వహణలో భాగంగా పురుషులతో సమానంగా రాత్రి పూట కూడా వీరు పనుల్లో భాగస్వాములవుతున్నారు. 'ఎక్కడైనా.. ఎప్పుడైనా' వీరందరికి సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ పని చేయడానికి బదులుగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేతులెతేస్తోంది. మరో విధంగా చెప్పాలంటే మహిళలు ఇళ్లనుండి బయటకొచ్చి రాత్రిపూట పనిచేస్తున్నారు కాబట్టే, అత్యాచారాలు జరుగుతున్నాయన్నట్టుగా వ్యవహరిస్తోంది. ఇది ఒక రకంగా సంఘ్‌పరివార్ వాదనే! ఈ నిర్ణయంతో మహిళల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా కుదించుకుపోతాయి. అంతిమంగా శ్రామిక శక్తి నుండి మహిళలను దూరం చేస్తుంది. అదే సమయంలో వేధింపులు, అత్యాచారాల నుండి మహిళలకు లభించే భద్రత మాత్రం ప్రశ్నార్థకమే! పగటి పూట వేధింపులు జరగవన్న గ్యారంటీ ఏమిటి? రాత్రి పూట ఇళ్ళ వద్ద ఉన్నా భద్రత ఉంటుందన్న నమ్మకం ఏమిటి? మహిళలు రాత్రి పూట పనిచేయడంపై చర్చ ఇప్పటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే రామ్ చంద్ వర్సెస్ మథురా చంద్ కేసులో న్యాయస్థానం భద్రత సాకుతో మహిళలను నైట్‌డ్యూటీల నుండి దూరం పెట్టడాన్ని తప్పు పట్టింది. స్వాతంత్ర్యం తరువాత కూడా అత్యున్నత న్యాయస్థానం ఇదే స్ఫూర్తిని కొనసాగించింది. కె.ఎస్ త్రివేణి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఆర్ వసంత వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది. ఎటువంటి వివక్షా లేని సమానత్వాన్ని ఆర్టికల్ 14 దేశ ప్రజలందరికీ దఖలు పరుస్తోందని స్పష్టం చేసింది. ఫ్యాక్టరీస్ యాక్ట్‌లో దీనికి భిన్నంగా ఉన్న నిబంధనలను కొట్టివేసింది. ఈ తీర్పుల స్ఫూర్తితో పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు (నివారణ, నిషేధం, పరిహారం) చట్టం 2013, లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 రూపొందాయి. ఇప్పటికీ వీటి అమలు అంతంత మాత్రమే! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాల మేరకైనా భద్రతా చర్యలను తక్షణం అమలుచేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# నెత్తుటి మరకల చరిత్ర

**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సాధారణంగా 1947 నుంచి ఇప్పటి వరకు మనం సాధించిన వాటి గురించి మదింపు చేసుకుంటూ వుంటాం. ఈసారి భారతదేశం గురించి కాకుండా యూరప్ గురించి మాట్లాడుకుందాం. గుప్పెడు యూరపు దేశాలు దాదాపు ప్రపంచమంతటినీ ఎలా తమ నియంత్రణలోకి తీసుకోగలిగాయో మాట్లాడుకుందాం.**



వలస సామ్రాజ్యాలు ఏర్పడడానికి ముందు, ప్రపంచంలో ఇండియా, చైనాలే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు. ఇదేం పెద్ద ఆశ్చర్యం కాదు. ఎందుకంటే అప్పుడు ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం వాటా 90 శాతం. ప్రపంచంలో వ్యవసాయంలో ఉండే జనాభాలో సగం మంది ఈ రెండు దేశాల్లోనే ఉండేవారు. ప్రపంచంలో ఉన్న కులీన వర్గాల వారందరికీ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు ఇండియా నుంచి వెళితే, సిల్కు, పింగాణి చైనా ఎగుమతి చేసేది. ఇండియా, చైనాలకు బంగారం, వెండి ఇచ్చి ఈ కొనుగోళ్లు చేసేవారు. దీంట్లో ఒక ఆర్థిక సమతుల్యత కూడా చేకూరేది. ఆసియాతో యూరప్‌కు ఉన్న ఇటువంటి సంబం ధాలలో మార్పులు వచ్చింది 18-19 శతాబ్దాలలోనే. అంతవరకు ప్రధాన ఉత్పత్తి దేశాలుగా, ప్రధాన ఎగుమతి దేశాలుగా ఆసియా ఉండేది. కానీ, ఆ తరువాత, ముడి సరుకుల్ని యూరప్‌కు పంపి, అక్కడ ఉత్పత్తి అయిన సరుకుల్ని, దిగుమతి చేసుకొనే చేసే దేశాలుగా ఇవి మారాయి.

**యూరప్‌లో ఏం జరిగింది ? :** యూరప్‌లో వెయ్యేళ్లుగా చీకటి కాలం ఉందని, తరువాత ఒక పెద్ద వికాసం వచ్చిందని, పునరుజ్జీవనం జరిగిందని, దాని నుంచి శాస్త్రీయ ఆలోచనలు బయలు దేరాయని, పర్యవసానంగా పారిశ్రామిక విప్లవం జరిగిందని, యూరప్ ప్రాభవానికి ఇది కారణమని, ఇదో మేధో విప్లవమని యూరోపియన్ చరిత్రకారులు అంటూ ఉంటారు. అయితే, ఇదంతా శాస్త్ర సాంకేతికాల గురించి వారే రాసుకున్న సాంప్రదాయక చరిత్ర. వెయ్యేళ్ల నాటి గ్రీకు నాగరికతతో, ఏ సాదృశ్యం లేకపోయినా, దానికి, దీనికి ముడి వేస్తారు. నిజానికి యూరప్‌కు గ్రీసు ఒక చివరన ఉంటే, పశ్చిమ యూరపు మరో చివర్న ఉంటుంది.
యూరప్‌లో వచ్చిన చీకటి యుగం ప్రభాతం ఇతర ఖండాల మీద పడలేదని లోతుగా అధ్యయనం చేసిన చరిత్రకారులు ఇప్పుడు అంగీకరిస్తున్నారు. వ్యవసాయంలో, వస్తు ఉత్పత్తిలో అవసరమైన జ్ఞానాలు ఆసియాలో అభివృద్ధి చెందుతూనే ఉన్నాయి. పశ్చిమాసియా, టర్కీ, మధ్య ఆసియా, చైనా, భారత దేశాలు విజ్ఞానానికి కేంద్రాలుగా ఉన్నాయి. యూరోప్ చీకటి యుగాల ప్రభావం వాటికి సోకలేదు.

**ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకున్న పాశ్చాత్య దేశాలేవి ? :** 'ది జర్నల్ ఆఫ్ ద అమెరికన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్' అనే ప్రసిద్ధ పత్రిక, ఈ మధ్య ఒక విషయం చెప్పింది. గత 500 సంవత్సరాలలో, కేవలం ఎనిమిదంటే ఎనిమిది యూరోపియన్ దేశాలు-ఇంగ్లాండు, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ, ఇటలీ, బెల్జియం, స్పెయిన్-ప్రపంచంలో 68 శాతాన్ని, తమ వలసల కింద మార్చుకున్నాయని చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక మూలన ఉన్న ఈ దేశాలు 16, 18 శతాబ్దాలకంతా, పెత్తనం చేసే దేశాలుగా మారి పోయాయి. ఆ వ్యాసం, సైన్స్ మీద వలసవాద ప్రభావం గురించి చెబుతూ ఇప్పటికైనా విజ్ఞానం, వలస ప్రభావాల నుండి స్వేచ్ఛ పొందాలని అంటుంది. చరిత్ర తెలుసుకోవడం వరకే కాక, మళ్లీ ఇంకోసారి మనం వలస దేశంగా మారకూడదనుకుంటే, ఈ పెత్తనం ఎలా సాధ్యమైందో అర్థం చేసుకోవాలి. యూరప్ చరిత్రలో ఆవిష్కరణల కాలాన్ని పరిశీలిద్దాం. ప్రపంచాన్ని అన్వేషించడానికి బయలుదేరిన సాహసికుల కాలంగా దీన్ని వర్ణిస్తారు. కానీ నిజానికి జరిగిందేమిటి? చక్కెర, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, పట్టు తదితరాలకు అరబ్ ప్రపంచంలో ఉండే ఆకర్షణను యూరోపియన్ దేశాలు (ముఖ్యంగా పశ్చిమ యూరోప్) క్రూసేడుల కాలంలోనే గ్రహించాయి. కానీ చైనాకు భూమార్గాన్ని (సిల్క్ రూట్), భారత దేశానికి, దక్షిణ తూర్పు ఆసియా ద్వీప దేశాలకున్న సముద్ర మార్గాన్ని (స్పైస్ రూట్) అరబ్బులే నియంత్రిస్తున్నారు. కాన్‌స్టాంటినోపుల్‌ను ఓట్టమాన్ సామ్రా జ్యం ఆక్రమించుకున్న తరువాత, భారతదేశానికి మరో సముద్ర మార్గం కనుక్కోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇదే కొలంబస్‌ను, వాస్కోడిగామానూ ప్రేరేపించింది. అయితే కొలంబస్ అనుకోకుండా అమెరికాను కనుగొన్నాడు. దీంతో, కొలంబస్ సముద్ర యాత్రకు ధన సహాయం చేసిన స్పెయిన్ ఇక ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు రెండూ, తనవే అని ప్రకటించుకున్నది. అయితే ఈ విషయంలో స్పెయిన్ కూ పోర్చుగల్‌కూ తగాదా వచ్చింది. వాటికన్ జోక్యం చేసుకొని 1494లో, ఈ రెండు దేశాల మధ్య సంధి కుదిర్చింది. బ్రెజిల్‌తో సహా ఎక్కువ భాగం అమెరికా ఖండం, స్పెయిన్‌కు చెందేట్టు, ఆఫ్రికా ఆసియాలు పోర్చుగల్‌కు చెందేట్టు పంచుకున్నారు. పోప్ ఆశీస్సులతో ఈ రెండు దేశాలు, ఇంకెవరితో సంబంధం లేకుండా తమకు తామే, ప్రపంచాన్ని పంచుకున్నాయి. ఈ ఒప్పందం ప్రభావం, ముఖ్యంగా స్థానిక జాతుల ప్రజలపై పడింది. వారికి ఏ హక్కులూ లేకుండా పోయాయి. ఎవరైనా ప్రతిఘటిస్తే, వారి భూములను లాక్కున్నారు. వారిని బానిసలుగా మార్చు కొన్నారు. లేదా చంపేశారు. అమెరికన్ కోర్టులు ఇప్పటికీ ఈ ఒప్పందాన్ని, భూ హక్కుల సమస్య వచ్చినప్పుడు ప్రస్తావిస్తూ ఉంటాయి. అయితే ఒక ప్రశ్న ఏమిటంటే, ఈ యూరోపియన్ ఆక్రమణదారులను స్థానిక ప్రజలు ఎందుకని అడ్డుకోలేక పోయారు? ఎప్పుడో క్రీస్తుపూర్వం 20 వేల సంవత్సరాల నాడు, మంచుతో గడ్డకట్టిన బేరింగ్ జలసంధిని దాటుకొని, ఆసియా నుండి ఆనాటి జనం అమెరికాకి వెళ్లారు. వారు పెద్ద పెద్ద సామ్రాజ్యాలు, పెద్ద పెద్ద నగరాలు నిర్మించగలిగారు కానీ, కొన్ని ముఖ్యమైన విషయాలలో వెనుకబడ్డారు. అదే ఆ నాగరికతలను దెబ్బతీసింది. ఉదాహరణకు ఆ ఖండాలలో బరువులు మోసే, బళ్ళు లాగే మచ్చికైన పశువులు లేవు. గుర్రాలు, ఒంటెలు, ఆవులు, గాడిదలు అక్కడ లేవు. వారికి ఇనుప పరికరాలు, ఆయుధాలు కూడా లేవు. అప్పటికే ప్రపంచంలో తుపాకులు, తుపాకీ మందు వాడకంలో ఉన్నాయి. నాటి స్పానిష్ ఆక్రమణదారులు చేసిన విధ్వంసానికి గుర్తుగా, మాయన్, ఇంకా ఎజ్ టెక్, ఓల్ మెక్ నాగరికతలలోని నగరాల శకలాలు ఇప్పటికీ సాక్ష్యంగా ఉన్నాయి. స్థానిక ప్రజల నుండి వెండి, బంగారాన్ని కొల్లగొట్టడమే కాదు, బొలీవియా, మెక్సికోలలో పెద్ద ఎత్తున బంగారు, వెండి గనులు ఉన్నాయని స్పానిష్ దురాక్రమణదారులు తెలుసు కున్నారు. ప్రపంచంలో ఉండే వెండిలో 80 శాతం, ఈ మీసో అమెరికా నుండే వస్తుందనే విషయం, అప్పటికి ఇంకా పూర్తిగా తెలియదు. కానీ స్పెయిన్ చేసిన యుద్ధాలకు అవసరమైన, డబ్బు ఈ వెండి ద్వారానే వచ్చింది. యుద్ధ నౌకలను కొనడానికి, తుపాకులను, తుపాకీ మందును కొనటానికి ఈ డబ్బే వాడారు. ఈ వెండి గనులపై పెత్తనం ఉంది కాబట్టే, తనకు ఏది అవసరమైతే అది ఇతర దేశాల నుంచి స్పెయిన్ కొన్నది. అంతేకానీ సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం కూడా వారికి రాలేదు. ఇండియా నుండి, దక్షిణ తూర్పు ఆసియా నుండి, చైనా నుండి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, పట్టు, పింగాణి కొనడానికి కూడా స్పెయిన్ ఈ డబ్బే వాడింది. సముద్ర మార్గాల నియంత్రణలో కూడా మార్పు వచ్చింది. పోర్చుగీసు నావికుడు వాస్కోడిగామా భారతదేశం చేరడానికి ఇంకో సముద్రమార్గం కనుగొన్నాడు. దక్షిణాఫ్రికా కొసన ఉండే గుడ్ హెూప్ ద్వీపాన్ని చుట్టుకొని వచ్చే దారి అది. దీంతో ఓట్టమాన్‌లకు, అరబ్బులకు ఆసియా వాణిజ్యంపై ఉండే పట్టు సడలింది. భారత్, చైనా లాంటి దేశాలు తమ సమీప సముద్రాలను పట్టించుకోలేదు. దీంతో ఈ సముద్ర మార్గాలను, యూరోపియన్లు తమ నియంత్రణలోకి తీసుకోవడం ప్రారంభించారు. ఆఫ్రికా బానిసలను గనుల్లో ఉపయోగించి వెండిని తీయడం, ఆసియా వ్యాపారాలకు దాన్ని వాడటం, సముద్రాలపై పట్టు సాధించడం,-పశ్చిమ యూరోపియన్ ఆధిపత్యానికి మార్గం సుగమం చేసింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే, సముద్రాలపై ఆధిపత్యం, వెండి గనుల ఆక్రమణలు లాంటివేవీ వైజ్ఞానిక అంశాలు కాదు. లేదా ఇతర దేశాల కన్నా ఉన్నతమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండటమూ కాదు.

**మూలాలు ఎక్కడ ? :** అయితే పశ్చిమ దేశాల ఆధిపత్యం తలెత్తడానికి మూలం ఎక్కడుంది? అమెరికా ఖండాన్ని, కాకతాళీయంగా కనుక్కోవడం ఒక కారణమైతే, అక్కడ ఉండే స్థానిక నాగరికతలకు, వీరిని ఎదుర్కొనే మిలిటరీ సాంకేతికత లోపించడం మరో కారణం. నిజానికి విజ్ఞాన శాస్త్రంలో కానీ, గణితంలో కానీ ఈ మీసో అమెరికన్ నాగరికతలు మంచి పురోగమనాన్నే సాధించాయి. ఖగోళ విజ్ఞానంలో, గణితంలో వారికి యూరోపియన్ల కంటే ఎక్కువ తెలుసు. వారి నగరాలతో పోలిస్తే, పశ్చిమ యూరోపియన్ నగరాలు చాలా ప్రాథమికమైనవి. కానీ వారికి తుపాకులు, ఉక్కు, గుర్రాలు లేవు. దీంతో సైనికంగా వారు యూరోపియన్లతో సరితూగలేక పోయారు. ఈ సైనిక దురాక్రమణలు నాగరికతలను నిర్మూలించడం, ఊచకోతలకు పాల్పడటం మాత్రమే కాదు. వారు వశపరచుకున్న వెండి గనులు ఒక గ్లోబల్ వాణిజ్య వ్యవస్థను సృష్టించాయి. ఈ వ్యవస్థను తనకు అనుకూలంగా మార్చుకొని, యూరప్ మిగిలిన దేశాలపై తన పట్టు బిగించింది. యూరప్ ఆధిపత్యానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఈ గనులు సరఫరా చేశాయి. భూఖండాలపై ఆధారపడిన దేశాలు తమ సమీప సముద్రాలను నిర్లక్ష్యం చేయడంతో, ప్రపంచ వాణిజ్యమే కాక, సైనిక ప్రయోజనాల కోసం సముద్రాలపై ఆధిపత్యాన్ని కొన్ని యూరోప్ దేశాలు తమ చేతుల్లోకి తీసుకున్నాయి. వలసలను విస్తరించుకున్నాయి. యూరోపియన్ వలస సామ్రాజ్యాల ఆవిర్భావం ఇలా జరిగింది. కేవలం ఎనిమిది దేశాలు ప్రపంచాన్ని దోచిన నెత్తుటి చరిత్ర ఇది.

# దొరికితే ఏమవుతుంది !

**మా కొలువుమాకు వచ్చిద్ది !!.. పట్టుబడితే పోయేదేమీ లేదు మళ్ళీ కొలువు రావటం తప్ప !**
**దర్జాగా లంచాలు !.. నేరం చేస్తున్నారన్న భావన లేదు. పరువు పోతుంది అన్న ఆలోచన లేదు**
**పదేళ్లలో పది తరాలుకు సంపాదించుకున్న ..!**
**మీ కళ్ళముందే దర్జాగా వెలగబెడతాం !.. అప్పుడు మరింత సంపాదిస్తాం?**



**ఒంగోలు, విశ్వంవాయిస్ :** వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పెద్దారవీడు మండలం , కలనూతల గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసిన బండి వెంకటేశ్వర్లు అవినీతికి హద్దు , అడ్డులేక పోతుంది . మరి అన్యాయానికి వెలగబెట్టినాడు . మేము లేకపోతే వ్యవస్థ లేదు . దాని మనుగుడే లేదు . ప్రజలకు సేవలే ఉండవు . సమాజం ఆగమవుతుందన్న ధోరణి విఆర్ఓ. లో పెరిగిపోతుంది . నన్ను ఆపేవారు ఉండరు . అడ్డు చెప్పేవారు ఉండరు . నేను ఎవరికి సమాధానం చెప్పను . నన్ను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు అన్న అహం బాగా పెరిగిపోయింది . కారణంవెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూసేకరణ విషయంలో అర్ధవీడు మండల నాయకుడు అండదండలతో ప్రభుత్వ భూములు కొంతమంది రైతులుసాగు చేస్తున్నట్లు నకిలీ దస్త్రాలు సృష్టించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినాడు .కలనూతల గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసినసమయంలో పది తరాలకు సరిపడా సంపాదన సంపాదించుకున్నాను. మా కొలువుపోతే మళ్లీ తెచ్చుకో గలిగే అర్హతనాకున్నది నేను పట్టుబడిన నష్టమేమీ లేదు ! ఎంతోమంది కొలువులు పోతే ఎలా తెచ్చుకుంటున్నారు అన్ని గమనిస్తూనే ఉన్నా అలాగే తెచ్చుకోగలిగే సత్తా కలిగిన వాడిని. కలనూతల గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసినసమయంలో ఒక్కొక్క రైతుకి వెలుగొండ ప్రాజెక్టుభూసేకరణ కింద రెండు లక్షల చొప్పున ప్రభుత్వం వారు ప్రకటించినారు . మీ ఆధార్ నెంబర్ , బ్యాంక్ అకౌంట్ ఇస్తే అడంగలు , పసలీలులో పంట సాగు చేస్తున్నారని దస్త్రాలు నమోదు చేస్తాను . అనుకున్న పని పూర్తి అయిపోతే బ్యాంక్ అకౌంట్లో జమచేస్తారని రైతులను మభ్యపెట్టి లక్షలరూపాయలు స్వాహా చేసినాడు అని విమర్శలు . మండల నాయకుడు అండతోనే దర్జాగా కుర్చీలో కూర్చొని ప్రక్రియ వేగవంతం చేసి మండల నాయకుడు చేత శభాష్ అనిపించుకున్నాడు . ఇంత అవినీతికి పాల్పడిన గ్రామ రెవెన్యూ అధికారిపై విచారణ చేపట్టకుండ ఉండటం ఏమిటని వెలుగొండ ప్రాజెక్టుభూనిర్వాసితులు రైతులు ఆవేదంతో తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం కంభం మండలం, తురుమెళ్ళ గ్రామరెవెన్యూ అధికారిగా విధులునిర్వర్తిస్తున్నాడు. అవినీతికి అందలమెక్కిన అధికారిపై కపటప్రేమ, జాలి, దయచూపిస్తున్నారు. జిల్లా అధికారులను కూడా పచ్చ నోట్లతో మభ్యపెడతాననీ చెప్పటం గమనార్హం. పత్రికల్లో ప్రచురించిన మాత్రాన నా కొలువు ఏమి కాదు. నకిలీ దస్త్రాలనుసృష్టించి వెలిగొండ ప్రాజెక్టు భూ సేకరణలో కీలక పాత్ర పోషించి ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతూ పది తరాలకు సరిపడా సంపాదన సంపాదించినాడని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు . అబద్ధం.... నిజం ఎప్పుడు కాదు . వెలుగొండప్రాజెక్టు పరిధిలో, పెద్దారవీడు మండలం కలనూతల గ్రామ రెవెన్యూ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు వివరాలు నేటికీ లెక్క తెలియదు . గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసిన బండి వెంకటేశ్వర్లు చెంచుల కులాన్ని అడ్డం పెట్టుకుని అక్షరాస్యత లేకుండా బయట ప్రపంచం కూడా తెలియని అమాయక ప్రజలను తెల్ల కాగితాల మీద సంతకాలు చేయించుకొని నిధులు స్వాహా చేసిన మాట నిజమేనని పెద్దారవీడు మండలంలో పనిచేస్తున్న రెవిన్యూ అధికారి చెప్పటం విశేషం . పూర్వపు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన పోలాభాస్కర్ , మార్కాపురం సబ్ కలెక్టర్ పనిచేసిన సేదు మాధవన్( ఐ.ఏ.ఎస్ ) కలనూతల చెంచులు నివసించేతండానుపరిశీలించి వారునివసించే కాలనీలోనూ భోజనాలు కూడా చేసిన రోజులు ఉన్నాయి . మంచి మనసున్న ఐ.ఏ.ఎస్ అధికారులువలన గిరిజనతండాల ప్రజలకు న్యాయం జరిగినది . వీరు బదిలీపై వెళ్లిన తర్వాత గ్రామ రెవెన్యూ అధికారి బండి వెంకటేశ్వర్లు అక్రమాలకు తెరలేపినాడు . నేను చెప్పిందే శాసనం అన్నట్లుగా కొలువులు ఆరితేరినాడు . ప్రస్తుతం కంభం మండలంలో పనిచేస్తున్న తురుమెళ్ళ గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేస్తూనాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ భూ సేకరణ నిర్వాసితుల రైతులను మభ్యపెట్టి కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన అధికారిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మేడ శ్రీనివాసరావు

# సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు



**ఒంగోలు, విశ్వంవాయిస్ :** సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు టు టౌన్ సిఐగా యం.శ్రీనివాసరావు బదిలీ అయినారు. ఈ సందర్భంగా సర్కిల్ లో రిపోర్ట్ చేసుకున్న తదుపరి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ .దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ ఒంగోలు టూ టౌన్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టరేట్ వద్ద ధర్నాలు/నిరసనలు, మహిళలు ,పిల్లలు , భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు, నిర్వహించాల్సిన విధులు మరియు బాధ్యతల పట్ల సిఐకు దిశా నిర్దేశం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల కార్మికులతో పనులు చేయించే సంస్థలపై దాడులు నిర్వహించి, జరిమానా విధిస్తామని రాయవరం సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, రూ. 110 నామమాత్రపు రుసుముతో కార్మికులకు అయిదేళ్ల కాలపరిమితికి బీమా సౌకార్యాన్ని అందజేస్తున్నామన్నారు. ఆధార్, వ్యక్తిగత బ్యాంకు ఖాతా, రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబరుతో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. దుకాణ, సంస్థల యజమానులు లేబర్ సెస్సు పునరుద్ధరణ చేయించుకోవాలని, కార్మికుల సంక్షేమ నిధికి నిర్దేశిత నగదు చెల్లించాలన్నారు. భవన, వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్మాణదారులు ఒక శాతం లేబర్ సెస్స్ చెల్లించాలని, రిజిస్ట్రేషన్ కాపీ, రశీదు జిరాక్సను కార్యాలయానికి అందజేయాలని యజమానులకు సూచించారు.

# కిడ్స్ వాయిస్

## ఇష్టమైన ఆట



నాకు ఇష్టమైన ఆట ఏమిటంటే క్రికెట్. నాకు చాలా ఇష్టం. రోజూ మా స్నేహితులతో క్రికెట్ ఆడతాను. నా స్నేహితుడు రోజూ క్రికెట్ కోచింగ్‌కి వెళ్తూ ఉంటాడు. మేమిద్దరం ఒకరోజు క్రికెట్ ఆడుతుండగా పెద్ద వర్షం పడింది. ఆ వర్షంలో ఆడడం మాకు చాలా సంతోషం కలిగింది. అసలు క్రికెట్ ఆటలో పదకొండు మంది ఆడతారు. కానీ మేము మాత్రం ఇద్దరం లేదా ముగ్గురం ఆడుకుంటాము. కానీ అదే మాకు సంతోషాన్నిస్తుంది. మా అమ్మానాన్న కూడా నన్ను ఎంకరేజ్ చేస్తారు. ఇంట్లో ఫోన్‌లో గేమ్స్ ఆడడం కంటే బయట ఆడుకోవడం మంచిది అని మా అమ్మ నన్ను బయటకు ఆడుకోవడానికి పంపిస్తుంది. ఎలా అంటే? నాకు సంబంధించిన పనులను స్వయంగా నేనే చేసుకున్నప్పుడు మాత్రమే. నాకు ఇష్టమైన ఆట కనుక నేను కూడా ఆడుకోవాలన్న తాపత్రయంతో నా పనులన్నీ చకచకా ముగించి, ఆడుకోవడానికి వెళతాను.

## ద్వారంపూడి హయాంలో
# అక్రమాలకు అడ్డాగా కాకినాడ పోర్ట్



**అక్రమాలు ఆపేందుకు మరిన్ని చెక్ పోస్టు**
**రాష్ట్రంలో రానున్న కాలంలో ప్రజారంజక పాలన**
**రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కాకినాడరూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలకు అడ్డాగా కాకినాడ పోర్టును మార్చారని ఇప్పుడు వాటిని అరికట్టేందుకు చెక్ పోస్టు ఏర్పాటు చేస్తే కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉలికిపడి బహిరంగ లేఖను రాయడం ఏమిటంటూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టులో పేదలు తినే బియ్యంతో పాటు గంజాయి ఇతర అక్రమ ఎగుమతులకు కేంద్రంగా మార్చారని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వ హయాంలో వాటిని అరికట్టేందుకు ఇంకా చెక్ పోస్టు ఏర్పాటు చేసి పోర్టుకి పేరు ప్రఖ్యాతులు తీసుకు రానున్నట్లు నానాజీ పేర్కొన్నారు. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి రెండు రోజుల క్రితం కాకినాడ పోర్టులో అక్రమాలు జరుగుతున్నాయంటూ లేఖ విడుదల చేయడం హాస్యాస్పదమన్నారు. ద్వారంపూడి అక్రమాలకు పోర్టును కేంద్రంగా చేసుకున్న సంగతిని గుర్తు చేశారు. తనకు ఎటువంటి వ్యాపారాలు లేవని చెప్తున్న ద్వారంపూడి తండ్రి పౌరసరఫరాల శాఖ చైర్మన్, తమ్ముడు రాష్ట్ర మిల్లర్స్ సంఘానికి అధ్యక్షుడుగా ఎందుకు కొనసాగారని ప్రశ్నించారు. బియ్యం అక్రమాలు చేసే వారు కాకపోతే ఎందుకు ఆ పదవులను పట్టుకొని వేలాడారని ప్రశ్నించారు. గత నెలలో పోర్టు గొడౌన్లలో దొంగ బియ్యం పట్టుకుంటే అవి మావి కావని ఎందుకు ద్వారంపూడి చెప్పలేకపోతున్నారని ద్వారంపూడిని నానాజీ ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో అన్ని రకాల దొంగ వ్యాపారాలు ద్వారంపూడి అతని అనుచరులే చేసి పోర్టుకు మచ్చ తెచ్చారన్నారు. వీరికి అప్పటి రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సహకరించినట్లుగా చెప్పారు. ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ముద్రగడ పద్మనాభం రెడ్డి మాదిరిగా లేఖలను విడుదల చేయకుండా నేరుగా ప్రజల్లోకి వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ద్వారంపూడి అనుకున్న రీతిలో పనులు చేయమని తాము అనుకున్న ప్రజా రంజక పాలన సాగుతుందంటూ చెప్పారు. కాకినాడ రూరల్ మండలంలో అక్రమ లేఅవుట్లకు గత ప్రభుత్వం అవకాశం కల్పించిందని తాము వాటిని తొలగింపు చర్యలు చేశామన్నారు. తాము కాకినాడను మహానగరం చేయాలని ఉద్దేశంతో లేఅవుట్లను సరి చేస్తున్నట్లు మండలంలో కొన్ని గ్రామాలు కాకినాడ నగర పాలక సంస్థలో విలీనం చేయాలని ప్రజాసంఘాలు తెలియజేస్తున్నాయని, ఈ సమస్య పరిష్కారంపై ఆయా గ్రామాల ప్రజలు గ్రామ సభలు నిర్వహించుకొని తెలియజేయాలని చెప్పామన్నారు. వారు కోరితేనే కాకినాడ నగర పాలక సంస్థలో విలీనం చేస్తామని చెప్పారు. వారికి మాత్రం అవసరమైన తాగునీరు, విద్యుత్, రోడ్లు అందివ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పంతం తెలిపారు. విలీనం గ్రామసభలలో ప్రజలు ఇష్టమైతేనే చేయాలని తాను చెబుతానని నానాజీ చెప్పారన్నారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాస్ మాట్లాడుతూ కొమరగిరిలో పేదలకు ఇచ్చిన స్థలాలను మెరక చేసే విషయంలో నాలుగు అడుగుల మేర ఎత్తు చేసి మట్టితో కప్పారంటూ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడ్డారన్నారు. అక్కడ ఒక అడుగు మాత్రమే ఎత్తు చేసినట్లు దాసు చెప్పారు. అలాగే నీటి పంపుసెట్ల కొనుగోలులో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అధిక ధరలకు చెల్లించి మోటర్లు కొనుగోలు చేశారని ఇతనిపై కూడా విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు. ద్వారంపూడి, కన్నబాబులను రోడ్డుపై నడిపించే రోజు త్వరలోనే వస్తుందని దాసు చెప్పారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు రామదేవు సీతయ్య దొర, మామిదాల వెంకటేష్, కరెడ్ల గోవిందరాజు, తుమ్మలపల్లి వాసు, పాలిక రమణ తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడుతున్న జానపద కళలను వెలుగులోకి
# తీసుకురావడం అభినందనీయం

**జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్**



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుంచి బాలాజీ చెరువు సెంటర్ వరకు నిర్వహించిన వివిధ రకాల జానపద కళాకారుల ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో సినిమాలు, సోషల్ మీడియా మాధ్యమాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయని అవి రాకముందు జానపద కళలు ద్వారానే ప్రజలు ఆనందాన్ని పొందేవారన్నారు. గతంలో ప్రతి గ్రామాలలో జానపద కళలు విస్తృతంగా నిర్వహించేవారని ఆయన అన్నారు. ప్రస్తుత తరుణంలో ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో జానపద కళలు మరుగును పడిపోతున్నాయనే భావన కలుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి జానపద ఉత్సవాలు నిర్వహించడం ద్వారా జానపద కళలను ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంచే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి కార్యక్రమం నిర్వహణ చాలా ముదావం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాకారులందరికీ జానపద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున మాట్లాడుతూ జానపద కళలు పట్ల ప్రజల్లో అవగాహన, ఆసక్తి కల్పించే ఉద్దేశంతో ప్రపంచ జానపద దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మరుగున పడిపోతున్న కళలను వెలుగులోకి తీసుకురావాలని సదుద్దేశంతో కళాకారులు ఈ ర్యాలీని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు సహృదయంతో సహకరించి, కళాకారులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జానపద కళాకారులను ఆయన అభినందించారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న కళాకారులు అందర్నీ ఒక వేదికపై తెచ్చే విధంగా చేసే ప్రయత్నంలో భాగంగా ఈరోజు వివిధ కళారూపాలతో కళాకారులు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న వివిధ జానపద కళారూపాలు తోలుబొమ్మలాట, తంబుర, వీధి నాటకం, జముకల కథ, డే, రామాయణం, మహాభారతం వివరించే వివిధ కళారూపాలు, వివిధ రకాల కళారూపాలతో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జానపద కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎన్.కృష్ణ బాబు, జానపద కళాకా రుల సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు వీరనాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి తోట పవన్ కుమార్, జిల్లా కోశాధికారిగా వేర్నాల ప్రకాష్ రాజు, గౌరవ అధ్యక్షులు పుల్లారావు, ముఖ్య సలహాదారు వెంకటేశ్వరరావు, ఏడుకొండలు తోట బాలకృష్ణ, పెద్ద ఎత్తున పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 14 రెండవ శనివారం
# జాతీయ లోక్ అదాలత్

**రోడ్డు భద్రత దృష్ట్యా మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించండి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ జిల్లా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా , అల్లూరి సీతారామరాజు జిల్లాలలో ఈ దిగువ తెలుపబడిన అన్ని కోర్టుల యందు ది. 14.9.2024 న (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల లలోగల కోర్టులలో ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని తెలిపారు. జ్యుడీషియల్ నాలుగు డివిజన్ల పరిధిలో 79,750 కేసులు పెండింగ్లో ఉన్నవని, ఇందులో పరిశీలించగా రాజీ చేసుకోదగిన కేసులు 39 వేల వరకు ఉన్నాయని పేర్కొన్నారు. సివిల్ కేసులు శాతం ఎక్కువగా ఉన్నాయని, క్రిమినల్ కేసులు కక్షిదారులు రాజీవ్ మార్గం చేసుకోవచ్చునన్నారు. కోర్టు ఫీజు కూడా వెనక్కి ఇవ్వబడుతుందని, దీనిపై అపిల్ కూడా అవకాశం ఉందదన్నారు.తూర్పుగోదావరి జిల్లాలో 21 మండల్ లీగల్ సర్వీస్ అథారిటీస్ ఉన్నాయని, సెప్టెంబర్ 14వ తేదీ శనివారం దాదాపు 42 నుంచి 45 బెంచీల వరకు ఏర్పాటు చేసి కక్షిదారులు, అడ్వకేట్స్, మెంబర్స్ సమక్షంలో కేసులు రాజీవ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో మూడు ప్రత్యేక లోకాదాలత్ లు, మూడు జాతీయ లోకాదాలత్ లను నిర్వహించుకోవడం జరిగిందని, ఇందుమూలంగా దాదాపు రు. 100 కోట్లకు పైగా కక్షిదారులకు పరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా రెండు మెగా లోకాదలత్ ను నిర్వహించి ఒక్కొక్క లోకాదలత్ సంబంధించి రు. 31 కోట్ల రూపాయలు కక్షిదారులు లబ్ధిదారులకు పరిహారాన్ని అందించడం జరిగిందని పేర్కొన్నారు. కావున కక్షిదారులందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 14.9.2024 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కొనవలసినదిగా తెలియజేసారు. రోడ్డు భద్రత దృష్ట్యా మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి వారి ప్రాణాలను వారే కాపాడుకోవాలని సూచించారు.

## ఫార్మా కంపెనీ రియాక్టర్ పేలుడు ప్రమాదంలో మృతులకు
# నష్ట పరిహారం ఇవ్వాలి

**మృతులకు ఐ యఫ్ టి యు ప్రగాఢ సానుభూతి**
**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ.వి రమణ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** అనకాపల్లి అచ్యుతాపురంలో ఏపీఐఐసి ఎస్ ఈ జడ్ లో ఏసేన్సియా ఫార్మా కంపెనీలో బుధవారం రియాక్టర్ తేదీ 18 మంది సిబ్బంది మృతి చెందిన ఘటన పై ఐ యఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ.వి రమణ రాజమహేంద్రవరం రూరల్, వెంకటగిరి కొండ,బొమ్మూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో మాట్లాడుతూ ఏసేనీషియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు సంభవించడం భారీస్థాయిలో సిబ్బంది మరణించడం జరిగిందని భవనా శిధిలాలు కింద ఎన్ని మృతదేహాలు ఉన్నాయో తెలియదని ఈ రియాక్టర్ పేలుడు సమయంలో 300 మంది విధులు నిర్వహిస్తున్నారని మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అకాల మృతికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు భారత కార్మిక సంఘాల సమైక్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ తరపు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని,ఈ ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని అనకాపల్లిలో ఏపీ ఐ ఐ సి ఎస్సీ జడ్ లో సుమారు 200 కంపెనీలు ఉంటే ప్రమాదాలు జరుగుతుంటే ప్రమాదాల నివారించుటకు సరిపడా ఫైర్ ఇంజన్లు లేకపోవడం, కంపెనీలలో తనిఖీలు నిర్వహించకపోవడం ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అధికారులు చిత్తశుద్ధిగా తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావని ఈ ప్రమాదం కంపెనీ నిర్లక్ష్యం వల్లే జరిగిందని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలపై దృష్టి సారించి పొల్యూషన్, సేఫ్టీ, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులచే తరచూ పరిశ్రమల లో తనిఖీలు నిర్వహించేలా చూడాలని, ప్రమాదంలో మృతి చెందిన బాధ్యత కుటుంబీకులను తక్షణమే ఆదుకోని నష్టపరిహారం వెంటనే చెల్లించే విధంగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో
# బెనర్జీ పనితీరు ప్రత్యేకం

**ఎల్ఐసి రీజనల్ మేనేజర్ జిబి రామయ్య**

**సంస్మరణకు హాజరైన ఉభయ జిల్లాల ఎల్ఐసి ఉద్యోగులు**

**బెనర్జీ ఆశయాలు కోసం కృషి చేస్తాం యూనియన్ అధ్యక్షులు రాంబాబు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జీవిత బీమా సంస్థ రాజమండ్రి డివిజన్ లో ఉభయగోదావరి జిల్లాలను కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లడంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏం ఎ ఎఫ్ బెనర్జీ ఎంతగానో కృషి చేశారని జీవిత బీమా సంస్థ రీజనల్ మేనేజర్ జి.బి.వి రామయ్య అన్నారు. గురువారం మధ్యాహ్నం హుకుంపేట ఆదర్శనగర్ లోని ఇటీవల దివంగతులైన ఉద్యోగుల సంఘం నాయకులు ఎం ఏ ఎఫ్ బెనర్జీ సమస్మరణ సభకు రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత బెనర్జీ చిత్రపటానికి రామయ్య, ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి పూలమాలను వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజన్ మేనేజర్ గా పని చేసినప్పుడు ఉద్యోగుల సంక్షేమం కోసం బెనర్జీ పడే తపన తనని ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఎవరినీ నొప్పించకుండా బెనర్జీ తనకు కావలసిన విధంగా పనులు చేయించుకునే వాడని ప్రశంసించారు. ఉభయగోదావరి జిల్లాల ఉద్యోగుల సంఘం నాయకులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అహరహరం బెనర్జీ శ్రమించారన్నారు సుదీర్ఘకాలం ఉద్యోగుల సంఘం నాయకుడిగా బెనర్జీ అందించిన సేవలు అజరామరం అన్నారు. బెనర్జీ ఆశయాలను కొనసాగించడానికి ఉద్యోగుల సంఘం తరఫున కృషి చేస్తామని రాంబాబు తెలిపారు. జీవిత బీమా సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ సేల్స్ మేనేజర్ బొర్రా శ్రీనివాస్ జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఉభయ జిల్లాల అధ్యక్షులు గుబ్బల రాంబాబు ఉపాధ్యక్షులు భరణితాతేశ్వర్ సహాయ కార్యదర్శి ఎస్ ఆర్ జె మాత్యుస్ బ్రాంచ్ మేనేజర్ స్వామి బెనర్జీ బంధువులు మిత్రులు జీవిత బీమా సంస్థ ఉపయోగాలు జిల్లాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బెనర్జీకి నివాళులర్పించారు.

## కాకినాడ జీజీహెచ్‌లో మహిళల రక్షణకు
# ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**సీనియర్ మహిళా వైద్యులు, మహిళా అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**
**జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశం**





**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్య విద్యార్థినులు, మహిళా రోగులు, వైద్యుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారి, ఇతర వైద్యాధికారులకు సూచించారు. మహిళల రక్షణకు సీనియర్ వైద్యులు, వైద్యాధికారిణులతో ప్రత్యేక కమిటీ వేయాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో భద్రతా పరిస్థితులపై కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం రాత్రి ఆకస్మిత తనిఖీ చేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారితో కలిసి కమిషనర్ జీజీహెచ్ ఆవరణను పరిశీలించారు. నర్సింగ్ హాస్టల్, అలాగే తల్లి, పిల్లల వార్డులను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జీజీహెచ్ అధికారులకు పలు సూచనలు చేశారు. తల్లి పిల్లల వార్డులో రోగుల పరిస్థితిని స్వయంగా కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్యం పై అక్కడ ఉన్న వైద్యులను ఆరా తీశారు. అలాగే తల్లి పిల్లల వార్డు వెనుక ఉన్న జూనియర్ డాక్టర్స్ హాస్టల్ ను కమిషనర్ పరిశీలించారు అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన జిజిహెచ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నర్సింగ్ హాస్టల్ ఆవరణను సుప్రభారశాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో అంధకారం లేకుండా స్ట్రీట్ లైట్లు అన్ని వెలిగేలా చూడాలని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ పృధ్వీ చరణ్, ఈఈ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయము



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రేపు శుక్రవారం వారం ఉదయం నుండి మధ్యాహ్నం గంటల వరకు మండపేట టౌన్ లో ఉన్న విద్యుత్ లైన్ ల మరమత్తుల నిమిత్తం మరియు సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల ఏడిద రోడ్డు, బైపాస్ రోడ్డు,సంగంకోలని,సత్యశ్రీ రోడ్డు,మెయిన్ రోడ్డు,తర్వాణి పేట, పోలీస్ స్టేషన్ రోడ్డు, బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద, వీరబద్రపురం,పెద్ద కాలువ, విజయలక్ష్మి నగర్, మెహర్ ఆశ్రమం,బ్యాంక్ కొలని వివిధ ప్రాంతాలలో సరఫరా నిలుపుదల చెయ్యడం జరుగుతుంది అని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై,విజయనంద్ మరియు ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీధర్, మీడియాకు తెలిపారు కావునవిద్యుత్ అంతరాయమునకు పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు.

## ఉపాధి హామీ పనులుకూలీలతో చేయగలిగే

# 60 శాతం పనులను గుర్తించాలి




అమలాపురం, **విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీన ఒకేరోజు సుమారు 13వేల గ్రామపంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి ఉపాధిహామీ పథకంలో చేపట్టబోయే పనులను గుర్తించాలని, గ్రామాల మౌలిక వసతులు కల్పనలో భాగంగా ఈ పనులన్నీ ఉపయోగపడాలనీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచించడం జరిగింది. దీనిని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మరియు మేట్లు ఉపాది కూలీలుగా స్వాగతిస్తున్నామని అన్నారు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లాఅమలాపురం గొల్లగూడెం లోని స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మెటీరియల్ కాంపోనెంట్ 60% పెంచి కూలీలు పని దొరకకుండా చేసే విధానాన్ని వ్యతిరేఖిస్తున్నాము. గ్రామ పంచాయతీ పరిధిలో 40% శాతం మెటీరియల్ కంప్లైంట్ పనులు పెరగకుండా 60% శాతం కూలీలతేనే పనులు చేసే విధంగా గ్రామ సభలలో పనులను గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘ డిమాండ్ చేస్తుంది. ఇదే నేపథ్యంలో గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలనే పేరుతో సిమెంటు కాంక్రీట్ యంత్రాలతో పనులు చేయించడం, భవనాలు రోడ్లు నిర్మాణాల పేరుతో కూలీలకు పనులు లేకుండా చేయాలని ఆలోచన సరికాదని ప్రభుత్వానికి హెచ్చరించారు.గ్రామీణ ఉపాధి హామీ అంతిమ లక్ష్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించుకోవాలి. 2004లో దేశవ్యాప్తంగా పనైనా చెప్పండి తిండి అయిన పెట్టండి అని నినాదంతో పేదలందరూ ఐక్యంగా పోరాటాలు చేస్తూ అటు పార్లమెంట్లో వామపక్షాలు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. ఉపాధిహామీ లక్ష్యం పేదలకి వ్యవసాయ కార్మికులకి పనులు లేని కాలంలో ఉపాధిహామీ పనుల ద్వారా పనులు కల్పించడం ఆర్ధికంగా ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యం తద్వారా 20 కోట్ల మంది ఉపాధిహామీ కూలీలు వద్దకు చేరే ప్రతి రూపాయి తిరిగి మళ్లీ మార్కెట్లో కొనుగోలు చేయడం ద్వారా పన్నుల రూపంలో ప్రభుత్వానికే చేరుతుంది. కాబట్టి ఉపాధిహామీ లక్ష్యానికి భిన్నంగా మెటీరియల్ కాంపోనెంట్ పెంచే పద్ధతిని విరమించుకోవాలని మరోసారి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులు ప్రధానంగా గత ప్రభుత్వం పేదల కోసం కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలు 90 శాతం అన్ని గ్రామాలలోనూ పల్లపు భూములను కొనుగోలు చేయడం జరిగిందని వర్షం వస్తే నీరు నిలుచునే పరిస్థితుల్లో పేదలు వాటిని లెవెలింగ్ చేసుకొని ఇల్లు నిర్మించుకోవాలంటే సాధ్యమయ్యే పని కాదని తక్షణం ఆ ఇళ్ల స్థలాలు అన్నిటిని లెవెలింగ్ చేసేటువంటి పనులు చేపట్టాలని అలాగే చాలా గ్రామాల్లో స్మశానవాటికలు లెవిలింగ్ లేక ఇబ్బందులు గురవుతున్నారని స్మశాన వాటికలు అన్నింటిని లెవెల్ చేసేటటువంటి పనులు ఉపాధి పథకం పెట్టాలని అలాగే ప్రధానంగా వ్యవసాయ కార్మికులు దళితులు గ్రామాలు ఊరికి దూరంగా ప్రధాన రహదారికి దూరంగా ఉంటున్న నేపథ్యంలో సరైన రోడ్లు లేని నేపథ్యం ఉందని ఆ రహదారుల నిర్మాణం చేపట్టాలని అలాగే ప్రతి గ్రామంలోనూ ఎలిమెంటరీ స్కూల్స్ కూడా లెవెలింగ్ పనులు ఉపాధి హామీ పథకం లో చేపట్టాలని చె రైతులకు ఉపయోగపడే మంచినీటి చెరువులు పంట కాలువలు మురుగు డ్రైన్లు తదితర ఆధునికరించేటువంటి పని కూలీలతో చేయించాలని అంతేతప్ప మెటీరియల్ కాంపౌండ్ పెంచి కూలీలు పనులు లేకుండా చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెంవెంకటేశ్వరరావు మాట్లాడుతూగతంలోలా మట్టి పని జంగిల్ క్లియరెన్స్ గుర్రపుటడెక్క తొలగించడం తదితర పనులను ఉపాధిహామీ పథకంలో చేర్చాలని చేస్తే మరి కొన్ని పనులు ఉపాధి హామీ పథకంలో దొరుకుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు అలాగే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకానికి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని మేట్లకు పారితోషకాన్ని 10రూ లకు పెంచాలని కూలీ 600 రూపాయలు ఇవ్వాలని 200 వందల రోజులు పని దినాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత నెల రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం ఫలితంగా ఉపాధి హామీ బకాయిలు కొంతమేర చెల్లించారని నేటికీ జిల్లాలో మరో 20 కోట్లు పైబడి కూలీ బకాయి వేతనాలు ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న నేపథ్యంలో అవకాశం కల్పిస్తే ఈ విషయాలన్నవ్యవసాయ కార్మికులు అందరూ కలిసి ముఖ్యమంత్రికి తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## చాకలి పాలెంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి

# జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కందాల చంటి



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :** సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మెగాస్టార్ చిరంజీవి అని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి. గన్నవరం మండలంలోని చాకలి పాలెంలో చిరు పవన్ సేవా సమితి అధ్యక్షుడు కందాల చంటి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పర్యావరణ పరిరక్షణలో భాగంగా తొలుత మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న మెగా అభిమానులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అదేవిధంగా స్థానిక పాఠశాలల విద్యార్థులకు కందాల చంటి సమకూర్చిన విద్యాసామగ్రి కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చెల్లుబోయిన గంగాదేవి, పాలూరి వీరభద్రం, వాడ్రేవుపల్లి సర్పంచ్ ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, తెదేపా మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, జనసేన మండల అధ్యక్షుడు సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల ఎంపిటిసి సమైక్య అధ్యక్షులు ఆదిమూల సూర్యనారాయణ నాయకులు గిడ్డి ఆనంద్.అన్నాబత్తుల అనుబాబు, తాటికాయల శ్రీనివాసరావు, యడ్ల ఏసు భాస్కరరావు, అరిగెల సూరిబాబు, గుండాబత్తుల తాతాజీ, యల్లమెల్లి చిట్టిబాబు, చొల్లంగి సత్తిబాబు, చిల్లే రమేష్. శేరు శ్రీను,పట్నాల దత్తాత్రేయ, కొల్లు సత్తిబాబు, కర్రీ గణపతి, కొల్లు శ్రీను, పితాని శ్రీను, కొప్పడి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని

# ప్రభుత్వాలు సిగ్గుపడాలి



అమలాపురం, **విశ్వం వాయిస్ న్యూస్ :** కలకత్తా ఆర్జీకార్ హాస్పిటల్ వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అమలాపురం గడియారస్తంభం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులను, నిందితులను కాపాడాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు జి.,నూకల బలరాం,అంగన్వాడి జిల్లా అధ్యక్షులు బండి వెంకట లక్ష్మి,ఆశ జిల్లా అధ్యక్షురాలు ఎస్తేర్ రాణి, సిఐటియు ఉపాధ్యక్షులు బాస్కరావు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశపూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పై ముక దాడిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని, ఈ ఘటనలకు పురుషాధిక్యత కలిగిన భావజాలం కారణంగా నిలుస్తుందని, మహిళలు ఇంటికే పరిమితం అవ్వాలి, ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకోవాలి, ఆ టైం కి అక్కడ ఎందుకు ఉండాలి అనే ప్రశ్నలు విధించే వారందరిదీ అత్యాచార నిందితుల మనస్తత్వాలతో సరిపోలుతుందని తెలిపారు. బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నిందితులను విడుదల చేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందుతుందని, దేశానికి వన్నెతెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడింది కూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెదళ్లలో విష పూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారతాయని, అత్యాచార రహిత భారత దేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భవజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారెం వెంకటేశ్వరరావు , ఐద్వా జిల్లా నాయకులు వరలక్ష్మి సంఘీభావం తెలియచేసారు.డాక్టర్ మానస సంఘీభావం తెలియచేసారు.అంగన్వాడీ నాయకులు ఏం విజయ, డి పార్వతి, రత్నకుమారి, దైవక్రుప ,ఆశ నాయకులు ఈశ్వరి ,శ్రీను మరియు అంగన్వాడీ లు,ఆశ, పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానం గోశాల గోవులకు టీకాలు



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పశు సంపదను కాపాడేందుకే పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు సంవర్ధక అధికారులు టీకాలను వేస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. జాతీయ పశు గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం కొత్తూరులోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంనకు చెందిన గోశాలలోని గోవులకు గాలి కుంటు టీకాలను వేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన 60 మంది రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపుతోంది అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క పాడి రైతు తమ పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ముందస్తు నివారణగా టీకాలను వేయించాలని సూచించారు. దీని ద్వారా పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గోశాలను ఆ సందర్శించి పశువుల వివరాలను దేవస్థానం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావును అడిగి తెలుసు కున్నారు. దేవస్థానం గోశాలలో ఉన్న పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సారి టీకాలు వేసే కార్యక్రమం చేపడుతున్నామని దేవస్థానం సూపరిడెంట్ రామారావు ఎమ్మెల్యేకు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో వచ్చే నెల 18వ తేది వరకు ఆలయ సిబ్బంది వచ్చి పశు గణన నమోదుచేసి ప్రతి పశువులకు టీకాలు వేస్తారు అన్నారు. ఎటువంటి అపోహలకు తావు లేకుండా తమ పశు వులకు ఈ టీకాలను రైతులు స్వయంగా దగ్గర ఉండి వేయించు కోవాలని కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్ సూర్యప్రకాష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ నిర్మల కుమారి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్, అన్నవరం పశు వైద్యాధికారి కాకర్ల ప్రసాద్, కత్తిపూడి పశు వైద్య అధికారిణి కాకర్ల లావణ్య, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓ సత్యనారాయణ మూర్తి

# బాధ్యతలు స్వీకరణ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

మండపేట ఎంపిడిఓగా కే సత్యనారాయణ మూర్తి గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో 2023 లో మండపేట ఎంపీడీఓ గా చేరి రెండు రోజుకు వ్యవధి లో అంబాజీపేట బదిలీ అయ్యారు. ఎన్నికల విధులు విశాఖ జిల్లా లో నిర్వహించి ఇప్పడు మండపేట బదిలీ అయ్యారు. ఇక్కడ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఎంపి డి ఓ శ్రీదేవి పశ్చిమ గోదావరి జిల్లా కు బదిలీ అయిన విషయం తెలిసిందే.కాగా ఎంపీడి ఓ మూర్తి కి కార్యాలయ ఏ ఓ ప్రసాద్ స్వాగతం పలికారు.కార్యాలయ సిబ్బంది ఉద్యోగులను పరిచయం చేశారు. భాద్యతలు చేపట్టిన మూర్తి మాట్లాడుతూ మండలం లో అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

## మండపేట రూరల్ సీఐగా

# పీతల దొరరాజు



**మండపేట రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ సీఐగా పీతల దొరరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రామచంద్రపురం నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా ఈయన గతంలో 2019 నుండి 2021 వరకు మండపేట రూరల్ స్టేషన్లో ఎస్సైగా పని చేశారు. ఈ సందర్భంగా దొరరాజు మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితులు పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు

# సద్వినియోగం చేసుకోవాలి

### సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బాల కార్మికులతో పనులు చేయించే సంస్థలపై దాడులు నిర్వహించి, జరిమానా విధిస్తామని రాయవరం సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, రూ.110 నామమాత్రపు రుసుముతో కార్మికులకు అయిదేళ్ల కాలపరిమితికి బీమా సౌకార్యాన్ని అందజేస్తున్నామన్నారు. ఆధార్, వ్యక్తిగత బ్యాంకు ఖాతా, రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబరుతో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. దుకాణ, సంస్థల యజమానులు లేబర్ సెస్సు పునరుద్ధరణ చేయించుకోవాలని, కార్మికుల సంక్షేమ నిధికి నిర్దేశిత నగదు చెల్లించాలన్నారు. భవన, వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్మాణదారులు ఒక శాతం లేబర్ సెస్స్ చెల్లించాలని, రిజిస్ట్రేషన్ కాపీ, రశీదు జిరాక్సను కార్యాలయానికి అందజేయాలని యజమానులకు సూచించారు.

## ప్రియదర్శిని విద్యార్థులకు

# మందులు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ %డ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రియదర్శిని చెవిటి మూగ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తో ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పీ దేవానందం, రాజమండ్రి అధ్యక్షులు రహమాన్ ఖాన్,కార్యదర్శి మట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు ప్రత్యేక
# చట్టాలు చేయాలి
### ఎస్సి ఎస్టీ మైనారిటీ సంఘాల డిమాండ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను ఉరి తీయాలని కోరుతూ రాజమహేంద్రవరం ఎస్సి ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ కాంస్యవిగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య శాఖ (డిసిహెచ్ఎస్) పోష్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కలకత్తాలోని జూనియర్ వైద్యురాలి హత్యాచారం పై సిబిఐ విచారణ చేపట్టి ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. బాధితురాలి కుటుంబానికి, వైద్యులకు తమ మద్దతును తెలియజేసారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మహిళా వైద్యుల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేసారు, కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, దళిత నాయకులు కప్పల వెలుగు, మోత నాగలక్ష్మి, ఖండవల్లి లక్షి, ఆది లక్ష్మి, తాళ్లూరి విజయ్ కుమార్, దార ఏసురత్నం, నీలపు వెంకటేశ్వర్ రావు,ప్రవీణ్, పార్వతి, వీర్రాజు,ఎలిపే శ్రీనివాస్, ఎస్ కార్తీక్, ఎల్ఐసి, వైద్య ఉద్యోగ సంఘాల నాయకులు, హ్యూమన్ రైట్స్ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, ఎన్జీవో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ బాధితులను పరామర్శించిన
# మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్**

విశాఖలోని అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబుతో పాటు కార్మిక శాఖ మంత్రి సుభాష్ బాధిత కుటుంబాలతో మాట్లాడి ధైర్యం చెప్పి భరోసా కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని,ఈ ప్రమాదంలో 17 మంది మరణించారని అన్నారు. అలానే 36 మందికి గాయాలయ్యా యని, అందులో 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్ప గాయాలయ్యాయి అని అన్నారు.బాధితులందరికీ ఉత్తమ వైద్య సేవలందించాలని అధికారులును ఆదేశించారు.ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షలు చొప్పున మరియు స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు చొప్పున పరిహారం అధింస్తామని తెలియజేసారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసునేలా అదేశాలు జారీ చేశారు. బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం అని తెలియజేయడం జరిగింది.

## బట్లపాలెం బి.వి.సి.స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్
# జన్మదిన వేడుకలు
### ముఖ్య అతిథిగా పాల్గొన్న లింగోలు పండు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**

స్థానిక బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల దగ్గర ఏర్పాటు చేసిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలో అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగోలు పండు పాల్గొని కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సాయిబాబు బివిసి స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అల్లు రామలింగయ్య హోమియో కళాశాలల్లో
# పీజీ సీట్లు కోల్పోకుండా కృషి చేశాం
### రాజమండ్రి, గుడివాడలో 46 మంది విద్యార్థులకు మేలు చేయగలిగాం : రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) చెప్పారు. దీనిలో భాగంగా రాజమండ్రి లోని అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో కళాశాల, గుడివాడ హోమియో కళాశాలలో 46 మంది విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోకుండా ప్రభుత్వం కృషి చేసిందని ఆయన చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 23 పీజీ సీట్లు కోల్పోయామని అల్లు రామలింగయ్య కళాశాల ప్రిన్సిపాల్ ఇటీవల తనకు తెలియచేయగానే వెంటనే ఈ విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరికి చెప్పానని ఆమె కేంద్రం దృష్టికి తీసుకు వెళ్ళారని వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతోఈ సీట్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు.ఈ నిర్లక్ష్యాన్ని సరిచేస్తామని కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ జాదవ్ వెంటనే రాజమండ్రి, గుడివాడ హోమియో కళాశాలలకు సీట్లు కేటాయించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. అసలు ఈ ఏడాది పీజీ సీట్లు వస్తాయని ఊహించలేదని, రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఒక ఏడాది పీజీ సీట్లు కోల్పోతే మళ్ళీ తెచ్చుకోవడం చాలా కష్టమని ఆయన తెలిపారన్నారు. బూతుల మంత్రిగా పేరుగాంచిన కొడాలి నాని క్యాసినో ఆడిరచుకోవడం, టిడీపీ నేతలను తిట్టడం తప్ప ఇలాంటి మంచి పనులు చేయలేదని విమర్శించారు. రాజమండ్రి మాజీ ఎంపీ భరత్ కమీషన్లు రాకపోవడంతో నే విద్యార్థులు పీజీ సీట్లు కోసం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈట్ స్ట్రీట్ ఏర్పాటుపై ఉన్న శ్రద్ధ పీజీ సీట్లపై అతనికి లేదని విమర్శించారు. రాజమండ్రి సమస్యను చెప్పగానే పనిలో పనిగా గుడివాడ సీట్లు కూడా వచ్చేలా చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ జాదవ్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ధన్యవాదాలు తెలిపారు. అచ్యుతాపురం దుర్ఘటనకు గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. వైజాగ్ పాలిమర్ పరిశ్రమలో ప్రమాదం జరిగిన తర్వాత థర్డ్ పార్టీ ఆడిట్, సేఫ్టీ ఆడిట్ పై జగన్ ప్రభుత్వం శ్రద్ధ వహించి ఉంటే పరిశ్రమల్లో లోటుపాట్లు తెలిసి చర్యలు తీసుకునే అవకాశం ఉండేదన్నారు. కాని గత ప్రభుత్వం అలాంటిదేమి చేయకపోవడంతో తరచుగా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అచ్యుతాపురం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అక్కడి కలెక్టర్ అవన్ని చూస్తున్నారని చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరుపున అన్నివిధాలా న్యాయం చేస్తామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జగన్ హయాంలో పఫ్ లు తినడానికి రూ.4 కోట్ల బిల్లు చూపించారని, రోజుకు 1000 పఫ్‌లు తిన్నారంటే ప్రజాధనం దుర్వినియోగం చేయడం తప్ప ఈ అయిదేళ్లలో జగన్ ఏమీ చేయలేదని విమర్శించారు. మొన్న జగన్ ఇంటి మీదుగా వెళ్తూ చూశానని, సెక్యూరిటీ కోసం అంతపెద్ద కంచె నిర్మించారంటే జగన్‌కు భయం వల్లనే అని ఎద్దేవా చేశారు. మాఫియా కూడా తాడేపల్లి ప్యాలెస్ లో ఉందని ఆరోపించారు. జగన్ భయంతోనే బతుకుతున్నాడని అన్నారు. రాజమండ్రిలో రైల్వే ట్రాక్ పనులు నాణ్యత లేదని వచ్చిన వార్తలను ఎంపీ పురందేశ్వరి దృష్టికి తీసుకు వెళ్ళానని వెంటనే చెక్ చేస్తామని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తి లేదని ఎంపీ పురందేశ్వరి చెప్పినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. కాగా ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో గత పాలక వర్గంలో జరిగిన అవకతవకల గురించి ఛైర్మన్ చల్లా శంకరరావు వివరించారు. విలేకరుల అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అలాగే అన్నా క్యాంటిన్ కోసం క్వారీ మార్కెట్ సెంటర్‌లోని రైతు బజారుకు చెందిన అంగరపు శ్రీను (కూనవరం) రూ. 10000 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందచేశారు. విలేకరుల సమావేశంలో జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ బొమ్మన జయ కుమార్, వైస్ ఛైర్మన్ రొబ్బి శేఖర్, డైరెక్టర్ కనకం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 24, 25 తేదీల్లో ఆటో ఎక్స్‌పో
### ఆర్ట్స్ కళాశాలలో క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజేషన్‌చే నిర్వహణ
### ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని కంపెనీల లేటెస్ట్ మోడళ్ల కార్లు, ద్విచక్ర వాహనాలతో ఈనెల 24,25 తేదీల్లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదాంలో రెండ్రోజుల పాటు క్రియేటర్స్ ఈవెంట్ ఆధ్వర్యంలో ఆటో ఎక్స్ పో నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఆర్ట్స్ కళాశాలలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో టూ వీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రోటరీ క్లబ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ రాజమండ్రి ప్రెసిడెంట్ వెంకట్, రోటరీ క్లబ్ ప్రతినిధి తీగెల రాజా, క్రియేటర్స్ ఈవెంట్ ముఖ్య సభ్యుడు పివిస్ శివకుమార్ మాట్లాడుతూ ఎస్‌బి మోటార్స్, జెడ్ మాల్ సహకారంతో జరిగే ఈ ఆటో ఎక్స్ పో 24, 25 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 8 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈనెల 23వ తేదీన ఇక్కడ నుంచి పుర వీధుల మీదుగా ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. హెూండా,మారుతీ ,మహింద్రా, నిస్సాన్, టయోటా, కియా, ఎంజి హెక్టార్ కంపెనీలతో పాటు టూ వీలర్స్ నుంచి హెూండా, హీరో, ఏథర్, కెటిఎం, బజాజ్, బజాజ్ బిగ్‌వింగ్, యమహా వంటి కంపెనీల వాహనాలు కూడా ఇక్కడ ప్రదర్శనలో ఉంటాయమన్నారు. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, యూనియన్ బ్యాంకులతో పాటు పలు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు కూడా ఉంటారని, ప్రజలు తమకు నచ్చిన వాహనాన్ని తిలకించి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. పాత వాహనాలను ఎక్స్ఛేంజ్ చేసుకుని కంపెనీలు నిర్ణయించే ధర నచ్చితే కొత్త వాహనాలను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. రోటరీ క్లబ్ డైరెక్టర్‌గా ఉన్న శివకుమార్ గత నెలా 15 రోజులుగా ఈ ఈవెంట్ విజయవంతం చేయడానికి కష్టపడుతున్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తీగెల రాజా కోరారు.

## అర్ టీ ఐ పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా
# చంటి ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక





**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం చంటి ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఇదే సంస్థలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో అవగాహన సదస్సులు పెడుతూ ప్రజలను, విద్యార్థులను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,నంగునూరు మండల అధ్యక్షులు అశోక్ యాదవ్,గుండెల రాయుడు,బోదాస్ జగన్, ఎం.డి మున్న, జి.భాను ప్రసాద్, వెంకటేష్ యాదవ్,నమిండ్ల హరీష్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను కలసిన
# రూరల్ సి.ఐ దొరరాజు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ సి.ఐ గా భాధ్యతలు చేపట్టిన పి.దొరరాజు గురువారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసారు. పూల మొక్కను అందించారు.

# ఆధునిక పరిజ్ఞానం అవసరం
### డిగ్రీ కాలేజ్ లో అంతర్జాతీయ సదస్సు




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆధునిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.మండపేట ప్రభుత్వ కాలేజ్ లో గురువారం స్మార్ట్ మెటీరియల్స్ అడ్వాన్స్‌డ్ అప్లికేషన్ అనే అంశం పై అంతర్జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. విశిష్ట అతిధులు జ్యోతి ప్రజ్వలన చేశారు.దక్షిణ కొరియా నుంచి వచ్చిన ప్రొఫెసర్ కె.నవీన్ కూమార్, డాక్టర్ ఎ.బార్గవ్ లు మాట్లాడుతూ ఆధునిక కాలం లో స్మార్ట్ మెటిరియల్ అవశ్యకత ను వివరించారు.తిరుచునాపల్లి ఎన్ ఐ టి నుండి విచ్చేసిన ప్రొఫెసర్ హేమలత నానో మెటీరియల్స్‌బిపాలిమార్ అంశం వివరించారు. స్మార్ట్ మెటీరియల్ అనే అంశం పై డాక్టర్ బిపిన్ కూమార్ ( న్యూ డిల్లీ), డాక్టర్ పి.విష్ణు ప్రశాంత్( తిరుపతి) లు వివరణాత్మకంగా సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుండి పరిశోధన వ్యాసాలు సుమారుగా వందకు పైగా వచ్చినట్లు కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజ్ అధ్యాపకుల విద్యార్థులు వివిధ కాలేజ్ లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శలు



**మండపేట రూరల్ న్యూస్ :** మండపేట, రాయవరంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శిం చారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాయవరం గ్రామంలో బొడ్డు మల్లికార్జున రావు,సిరికి వెంకన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే తో పాటుగా ఉండవిల్లి రాంబాబు,చల్లా సత్యనారాయణ,దేవిశెట్టి కరుణ కుమార్,కామన సురేష్,ఇందుకుమిల్లి అరుణ్,కందుకూరి గంగరాజు,కేతా శ్రీను,షేక్ అమీర్,షేక్ వలి తదితర్లు ఉన్నారు.

## శంఖవరం మండల సర్పంచుల

# సమాఖ్య ఆవిర్భావం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సర్పంచుల సమాఖ్య గురువారం ఆవిర్భవించింది. మండలం మొత్తం మీద 14 పంచాయతీలు ఉండగా వీటి అన్నింటికీ సర్పంచులు ఉన్నారు. వీరిలో ఒకరు సమాఖ్య అధ్యక్షురాలు, మరొకరు కార్యదర్శి కాగా మిగతా 12 మందీ సభ్యులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శంఖవరం మాజీ ఎంపీపీ, అన్నవరం సర్పంచ్, శెట్టిబత్తుల కుమార్ రాజా సమక్షంలో అన్నవరం పంచాయతీలో గురువారం ఈ సమాఖ్య ఏర్పాటైంది. మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలుగా గొంధికొత్తపల్లి సర్పంచ్ ఈగల విజయదుర్గ, కార్యదర్శిగా వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజును ఎన్నుకున్నారు. ఇక కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి, నెల్లిపూడి సర్పంచ్ నరాల శ్రీలత, వేళంగి సర్పంచ్ మేకల సుబ్బయ్యమ్మ, పెదమల్లాపురం సర్పంచ్ గుండు నాగదేవి, మండపం సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం అచ్చంపేట సర్పంచ్ బొట్టా చైతన్య, సీతయమ్మపేట సర్పంచ్ తోట నాగజ్యోతి, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, కత్తిపూడి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, అన్నవరం సర్పంచ్ సెట్టిబత్తుల కుమార్ రాజా, శంఖవరం సర్పంచ్ బందిలి గన్నియమ్మ, ఎస్.జగ్గంపేట సర్పంచ్ బైరా ఉప్పారావు సభ్యులుగా ఉన్నారు. అధ్యక్ష్య, కార్యదర్శులుగా ఉన్న ఇరువురూ సర్పంచ్ అనుభవం రీత్యా కొత్త వారు, అలాగే వయస్సు రీత్యా పిన్నలు కావడం విశేషం. సర్పంచులు అన్నవరం పంచాయతీ కార్యాలయంలోని తన దగ్గరకు వచ్చి కలిసారనీ, మండలంలోని సర్పంచులు అందరూ ఐక్యంగా, సంఘంగా ఉంటే బావుంటుందని వారికి సూచించానని, ఆ తర్వాత సమాఖ్య ఆవిర్భవించిందని సీనియర్ నేత శెట్టిబత్తుల కుమార్ రాజా "విశ్వం వాయిస్" కు రాత్రి 7.21 గంటలకు వెల్లడించారు. ఐతే ఈ సమావేశానికి కొన్ని అనివార్య కారణాల వల్ల తాను హాజరు కాలేకపోయానని కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ సాయంత్రం 6.35 గంటలకు ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. 14 మంది ఉప సర్పంచులు ఉన్నప్పటికీ వీరొక సమాఖ్యగా ఏర్పడిన దాఖలాలు ఇప్పుడే కాదు గతంలో కూడా లేవు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ఘన విజయం తర్వాత తొలిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం కొత్తపేట నియోజకవర్గంలోని వానపల్లిలో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్,ఐ.జి అశోక్ కుమార్,ఎంపీ హరీష్ మధుర్ స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దగ్గర ఉండి పర్యవేక్షించారు.అధికారులంతా సమన్వయంతో పనిచేసి వానపల్లిలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అమలు చేసే ఉపాధి హామీ పనుల గుర్తింపు తదితర అంశాలపై గ్రామ సభలను ఒకేసారి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్నారని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్తపేట మండలం వానపల్లిలో జరిగే గ్రామసభలో పాల్గొనడానికి జిల్లాకు వస్తున్నారని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు. కూటమి ఘన విజయం తర్వాత తొలిసారిగా జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలకడానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తెలుగుదేశం నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఐ. జి అశోక్ కుమార్,ఎస్పీ బి కృష్ణారావు మరియు ఉన్నత అధికారులు, కూటమి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.


## బాల కార్మికులను నిర్మూలిద్దాం

# భావితరాలకు భవిష్యత్తునిద్దాం

**రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి**
**సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బాల కార్మికులతో పనులు చేయించే సంస్థలపై దాడులు నిర్వహించి, జరిమానా విధిస్తామని రాయవరం సహాయ ఉపాధి కల్పనాధికారి గోదావరి కేశవరావు హెచ్చరించారు.గురువారం ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే బాల,బాలికలగా వున్నపుడే భవిష్యత్తుకు విద్య అనే పునాది బలంగా ఉంటేనే సాధ్యం అవుతుందని అన్నారు.పిల్లలు యొక్క తల్లితండ్రులు ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్న పిల్లలును బడికి పంపే విషయంలో నిర్లక్ష్యం వహించకూడు అని తెలియజేసారు.ప్రభుత్వం చదువుకోవడానికి అనేక అవకాశాలు కల్పించి, గవర్నమెంట్ హాస్టల్ వున్న ఎందుకు వెనకబడిపోతున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తల్లితండ్రులు ఆలోచన చేసి ఆస్తులు, అంతస్థులు ఇవ్వకపోయినా చదువు అనే ఆయుధం ఇస్తే ప్రపంచంలో ఏ దేశంలో అయినా రానించగలరని ఈసందర్బంగా తెలియజేసారు. అలానే రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని,రూ.110 నామమాత్రపు రుసుముతో కార్మికులకు అయిదేళ్ల కాలపరిమితికి బీమా సౌకార్యాన్ని అందజేస్తున్నామన్నారు. ఆధార్,వ్యక్తిగత బ్యాంకు ఖాతా,రెండు పాస్ పోర్ట్ ఫోటోలు,ఫోన్ నెంబరుతో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. దుకాణ,సంస్థల యజమానులు లేబర్ సెస్సు పునరుద్ధరణ చేయించుకోవాలని, కార్మికుల సంక్షేమ నిధికి నిర్దేశిత నగదు చెల్లించాలన్నారు. భవన, వ్యాపార,వాణిజ్య సముదాయాల నిర్మాణదారులు ఒక శాతం లేబర్ సెస్స్ చెల్లించాలని, రిజిస్ట్రేషన్ కాపీ, రశీదు జిరాక్సును కార్యాలయానికి అందజేయాలని యజమానులకు సూచించారు.


# పలు చోట్ల జరిగిన శుభకార్యాలలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో సాయిబాబు గుడి కల్యాణమండపంలో ఘనంగా జరిగిన కాంద్రు వారి వివాహ వేడుకలో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని నూతన వధూవరులు సుధీర్ - దివ్య లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఇనుగంటివారిపేట జి వి కె ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా జరిగిన గెడ్డం వారి వివాహ వేడుకలోను, కూనవరం గ్రామానికి చెందిన పెదపాటి వెంకట రామారావు కుమారుడి వివాహ వేడుక సందర్భంగా పెళ్ళికొడుకుని చేసే వేడుకలో పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## రాజమహేంద్రి కళాశాల గ్రంథాలయంలో అల్లూరి

# వాస్తవ చరిత్ర పుస్తకాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రచురించిన, అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు రచించిన 'అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర' పుస్తకాలను రాజమహేంద్రి డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో నిక్షిప్తం చేయడానికి రచయిత పడాల వీరభద్రరావు10 పుస్తకాలను అందజేయగా కళాశాల కరస్పాండెంట్, జిల్లా అరసం గౌరవ సలహాదారులు టి.కే.విశ్వేశ్వరరెడ్డి స్వీకరించారు. గురువారం స్థానిక రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో టీకే విశ్వేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పడాల వీరభద్రరావు గ్రంథ రచన, ప్రచురణపై చర్చించారు. ఈ సందర్భంగా టీకే మాట్లాడుతూ పుస్తకం చాలా అందంగా ముద్రింపబడిందని, పుస్తకంలోని అంశాలు అల్లూరి చరిత్రలోని కొత్త కోణాలను వెలుగులోకి తీసుకువచ్చారని రచయిత పడాల వీరభద్రరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.సత్య సౌందర్య, ఎల్వి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎంపీ కుటుంబానికి చేయూత



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండపేట మండలం ఇప్పనపాడు గ్రామ పీఎంపీ సభ్యుడు శేశెట్టి రామకృష్ణ కుటుంబానికి గురువారం కమ్యూనిటీ పారామెడిక్స్%ఽ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ సారధ్యంలో సభ్యుల సహకారంతో 30'000/-(ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహకారం అందచేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తోరాటి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రథమ చికిత్సలందించే పీఎంపీలకు సంఘం అనేది వృత్తి పరిరక్షణకు ఒక భరోస అందించడమని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందించేందుకు సభ్యులు ఐకమత్యమే కారణ మన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ రమణ,వీకే రాజు,ఇరవాడ రవి, వెంకటేశ్వరరావు, ఎమ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.కోన సత్యనారాయణ మాట్లాడుతూ సహాయ సహకారాలు అందించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# జి.వి.రావుని కలిసిన నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ కో-ఆర్డినేటర్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్** మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావు,ఇటీవలే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ గా నూతనంగా పదవి భాద్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డి.రామ చంద్రన్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ రామచంద్రన్ నేతృత్వంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ విభాగం మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ప్రొఫెసర్ డి.రామచంద్రన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి విశేష కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు కృషి అభినందనీయం అన్నారు.

## గ్రామ సభలకు ప్రత్యేక

# అధికారుల నియామకం



**అల్లవరం విశ్వంవాయిస్ న్యూస్ :** శుక్రవారం అన్ని పంచాయతీ లలో గ్రామసభల నిర్వహణ సన్నద్ధత పై గురువారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులు తో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 23 న అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి గ్రామానికి ఒక అధికారిని ప్రత్యేక అధికారి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మేరకు ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో సభలకు హాజరై సభ ఉద్దేశ్యం ప్రజలకు వివరించాలన్నారు. కార్యదర్శులు అందరు సచివాలయం, గ్రామ స్థాయి సిబ్బంది ఈ సభలకు హాజరు అయ్యేలా చూడాలని, పారిశుధ్యం, బ్యానర్, హాజరు అయ్యే ప్రజలకు సౌకర్యాలు కల్పించడం వంటి వాటి పై శ్రద్ధ చూపాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి లక్ష్మణ రావు, ఈఓ ఆర్డీ సత్యనారయణ, కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారయణ, రామ చంద్ర మూర్తి, వీర బాబు, జ్యోతి , మృదుల తదితరులు పాల్గొన్నారు.

## రేపటి సమాజ రథ సారథులు

# ఉపాధ్యాయులే

**లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ 320ఎ డా.డి.కోటేశ్వరరావు**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రేపటి సమాజ సారథులను తయారు చేసేది ఉపాధ్యాయులే అని లయన్స్ జిల్లా గవర్నర్ 320ఎ డా. డి.కోటేశ్వరరావు అన్నారు . ఇంటర్నేషనల్ లయన్స్ క్వెస్ట్ ఆధ్వర్యంలో జిల్లా లయన్స్ క్వెస్ట్ చైర్ పర్సన్ వి.మాధవరావు శ్రీ భవిష్య ఇంటర్నేషనల్ స్కూల్ హస్తినాపురం లో 30 మంది టిచర్స్ కి "2" రోజులు ఉచితంగా "టిచర్ ట్రైనింగ్ వర్క్ షాప్"నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి ప్రారంభించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థానం ఉపాధ్యాయులదేనన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల జీవితాలను మార్చగల శక్తివంతమైన వ్యక్తి అన్నారు.అందుకే, వారి ప్రవర్తన, వారి పాత్ర, మంచి ఉపాధ్యాయుడుగా ఉండడానికే ఈ టిచర్ ట్రైనింగ్ వర్క్ షాప్"అని అన్నారు.ఉపాధ్యాయుడు కేవలం జ్ఞానాన్ని ఇచ్చే వ్యక్తి కాదని , ఈ ప్రపంచానికే ఆదర్శవంతమైన మార్గదర్శకుడని తెలిపారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగడం ద్వారా వారిలో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రేమించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేకమైనవాడని వారిని వ్యక్తిగతంగా గుర్తించి, వారికి ప్రోత్సాహం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఒక రోల్ మోడల్ అన్నారు. విషయావగాహనతో పాటు విలువలు కూడా నేర్పించాలిన్నారు. నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నేర్చుకుంటూనే ఉండాలని చెప్పారు. ఫ్యాకల్టీ రేణుక కొండపల్లి ట్రైనింగ్ ఇవ్వగా విద్యార్థులకు ధైర్యాన్ని, మనః స్థైర్యాన్ని, స్ఫూర్తిని అందించాల్సింది టిచర్స్ అని అన్నారు.యాదయ్య గౌడ్, గోవింద రాజు, శివ ప్రసాద్, మోహన్ దాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్. శ్రీనివాస్, మైఖేల్,డా.హిప్పో పద్మా కమలాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండపేటలో చవితికి శ్రీకారం

**గురువారం రాట ముహూర్తం**




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ఆర్టీసీ బస్టాండు వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు .శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో గురువారం రాట ముహూర్తం చేశారు. స్థానిక 4వ వార్డుకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు అయినవిల్లి రాజేష్, నరేష్ (చిన్నారి) సోదరులు ఆర్టీసీ బస్టాండు వద్ద గణపతినవరాత్రి ఉత్సవాలకు గత ఏడాది ఆరంభించారు. భజనలు, సాంస్కృతిక కళారూపాలతో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలతో నవరాత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఉత్సవాల నిర్వహణకు అయినవిల్లి కార్తికేయ భూమిపూజ చేశారు. గత ఏడాది మాదిరి ఉత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు రాజేష్, చిన్నారి తెలిపారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు సాధనాల శివభగవాన్, అయినవిల్లి ఆదినారాయణ, కాయల సాయిబాబా, కాయల రాము, కాయల చంద్రశేఖర్, జీఆర్సీ మోహన్, కాయల రమేష్, కాయల సతీష్, రావూరి దుర్గాప్రసాద్, పిల్లా విజయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో జాతీయ అంతరిక్ష

# అవగాహన ప్రోగ్రామ్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల మధ్య గోడపత్రిక ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష మరియు యంగ్ మైండ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా జిల్లా స్థాయిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నే చింతలపూడి గ్రామంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుచున్నవని తెలియజేసారు.దానికి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడానికి అంతరిక్ష దినోత్సవ ఆవశ్యకతను ప్రజలందరికీ అర్థమయ్యేలా తెలియజేయడానికి జాతీయ అంతరిక్ష దినోత్సవంతో కూడినటువంటి ప్రచార చిత్రాన్ని ద్రాక్షారామం లోని గ్రామస్తుల మధ్య ప్రచార చిత్రాన్ని జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం,యంగ్ మైండ్స్ అధ్యక్షులు వాకాడ చిన్న,సభ్యులు ప్రదీప్ కుమార్,బండి నూకరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘాటుగా జ్యోతి గ్లామర్ డోస్

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తెలుగు ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తున్న ముద్దుగుమ్మలలో జ్యోతి పూర్వజ్ కచ్చితంగా టాప్ ప్లేస్ లో ఉంటుందని చెప్పొచ్చు. సీరియల్ యాక్టర్ గా జ్యోతి పూర్వజ్ కెరియర్ ప్రారంభించింది. తెలుగులో మనసు మమత సీరియల్ లో హీరో తల్లి పాత్రలో జ్యోతి రాయ్ అందరికి సుపరిచితం అయ్యింది. ఆ సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి జ్యోతి రాయ్ బాగా చేరువయ్యింది. అయితే ఆమె టాలీవుడ్ యంగ్ దర్శకుడు సుకు పూర్వజ్ నీ పెళ్లి చేసుకున్న తర్వాత సీరియల్స్ కి స్వస్తి చెప్పింది. జ్యోతిరాయ్‌గా ఉన్న ఆమె పేరును జ్యోతి పూర్వజ్ గా మార్చుకుంది. సినీనటిగా ఆమె కెరియర్ బిల్డ్ చేసుకునే పనిలో పడింది. దానికి తగ్గట్లుగానే తనని తాను కంప్లీట్ గా మార్చుకుంటూ వస్తోంది. కెరియర్ ఆరంభంలో తల్లి పాత్రలకి పరిమితమైన జ్యోతి పూర్వజ్ ఇప్పుడు హాట్ లుక్స్ తో ఇన్ స్టాగ్రామ్ లో అందరిని ఆకర్షిస్తోంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ హాట్ బ్యూటీగా తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఈమె ఒక కీలక పాత్రలో నటించిన మాస్టర్ పీస్ అనే సూపర్ హీరో మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమాతో నటిగా తను ఇమేజ్ పెరుగుతుందని జ్యోతి పూర్వజ్ ఎక్స్ పెక్ట్ చేస్తోంది. దీంతోపాటు తన భర్త దర్శకత్వంలోనే మరో మూడు సినిమాలకు ఆమె కమిట్ అయ్యింది. అలాగే వేరొక ప్రొడక్షన్ లో లీడ్ రోల్ లో అవకాశం సొంతం చేసుకుంది. ఈ మూవీ షూటింగ్ కూడా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. కెరియర్ పరంగా బ్రేక్ ఇచ్చే మూవీ కోసం జ్యోతి పూర్వజ్ ఎదురుచూస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ అదిరిపోయే ఫోటోలని షేర్ చేసింది. గ్లామరస్ లుక్స్ తో తనని తాను షోకేస్ చేసుకుంటూ గ్లామర్ పిక్స్ పంచుకుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో జ్యోతి పూర్వజ్ స్టార్ హీరోయిన్స్ కి కూడా పోటీ ఇచ్చే అందంతో మెరిసిపోతోందనే మాట వినిపిస్తోంది. నెటిజన్లు జ్యోతి లుక్స్, అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

## కత్తి దూసిన కాంతార స్టార్

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ఇటీవలే జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ గుర్తింపు నటుడిగా రిషబ్ శెట్టి పై మరింత బాధ్యత పెంచింది. కాంతార నటన మెచ్చి తెచ్చిన అవార్డు ఇది. ఆసినిమాకి ప్రీక్వెల్ కాంతార-2 చేస్తోన్న సమయంలో ఉత్తమ నటుడి ఎంపిక అన్నది? ఎంతో బరువైన బాధ్యత. ప్రస్తుతం ఆ సినిమా పనుల్లోనే రిషబ్ శెట్టి బిజీగా ఉన్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని రెడీగా ఉన్నాడు.బెంగుళూరు ఔటర్ లో కొన్ని భారీ సెట్లు నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రిషబ్ శెట్టి న్యూలుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో హీరో కత్తి దూసి కదనరంగంలోకి దూకుతున్న వీరుడ్ని హైలైట్ చేసాడు. కత్తి యుద్దానికి సంబంధించి ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. ఒక చేతిలో రక్షక కవచం...మరో చేతిలో పదునైన కత్తి తో శత్రువుపై దూకడానికి సంసిద్ధమైన వేళ.మొలకి లంగోటా....నలుపు రంగు బనియన్ ధరించి వీరుడి ఫోజులో కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. రిశబ్ శెట్టి శరీరంలో భారీ మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తుంది. కాంతారలో చబ్బీ లుక్ లో కనిపించినా ప్రీక్వెల్ కోసం బాడీనీ షైన్ చేసాడు. చేతి కండలు తిప్పాడు. శరీరమంతా ఫిట్ గా కనిపిస్తుంది. ముఖంలోనూ సైతం కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి. గుబురు గడ్డం కొన్ని నెలలుగా మెయింటెన్ చేస్తున్నాడు. ప్రీలుక్ ఈ రేంజ్ లో ఉందంటే? అసలైన యుద్ద వీరుడ్ని పోస్టర్ లో ఇంకే రేంజ్ లో హైలైట్ చేస్తాడో చూడాలి.



## పట్టు చీరలో పరిమళించిన సన్నీలియోన్!

సౌత్ లో ఎంట్రీ ఇచ్చి న నాటి నుంచి సన్ని లియోన్ లో ఎన్నో మార్పులొచ్చాయి. మునుపటిలా గ్లామర్ ట్రీట్ కి అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అలాగని పూర్తిగా దూరమవ్వడం లేదు. అవసరం మేర ఆ ర కమైన దుస్తుల్లో మెరుస్తుంది. కానీ వీలైనంత వరకూ తనలో ట్రెడీషనల్ భామనే ఎక్కువగా హైలైట్ చేస్తోంది. అమ్మడు తెలివిగా సౌత్ ఆడియన్స్ పల్స్ పట్టుకుని ముందుకెళ్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలో కొన్ని సినిమాలు చేసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ తో పాటు సౌత్ లోనే సైమల్టేనియస్ గా పనిచేస్తోంది. అక్కడకెళ్తే అక్కడ కల్చర్ కి తగ్గట్టు...ఇక్కడ కొస్తే సౌత్ కి తగ్గట్టు నడుచుకుంటుంది. విదేశీ నుంచి దిగుమతి అయినా స్వదేశీ భామలా చాలా విషయాలు తక్కువ సమయంలోనే అమ్మడు అవపోశాన పట్టేసింది. తాజాగా అమ్మడు వెడ్డింగ్ వోవ్స్ కవర్ పేజిపై మెరిసిన వైనానికి స్టన్ అవ్వాల్సిందే. అమ్మడు సంప్రదాయ పట్టు చీరలో పరిమళించిన తీరు చూస్తే ఆవిడి సన్నినా? అన్న సందేహం రాక మానదు. అంత అందంగా చీరందంలో తళుకులీనింది. మెరూన్ కలర్ లో ఉన్న పట్టు చీరపై మ్యాచింగ్ రవిక ధరించింది. మెడలో అందమైన ముత్యాల హారం వేసుకుంది. దీంతో నెక్ మరింత అందంగా హైలైట్ అవుతుంది. ఇక తలంతా దగ్గరకు ముడేసి కొప్పును గులీబాలు, మల్లెపూలతో అలంకరించింది. అలా సోపా పై పరిమళింది తన మార్క్ లుక్స్ వదిలే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనేముంది. కుర్రాళ్ల గుండె ఝల్లుమనడం ఖాయం.



### మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుక సందర్భంగా

## రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ





పి గన్నవరం విశ్వంవాయిస్ న్యూస్ : పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబుతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక రిక్షా కార్మికులకు, పారిశుద్ధ్య సిబ్బందికి, పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, , తెదేపా మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు,జనసేన మండల అధ్యక్షుడు సాదనాల వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, నాయకులు మండల ఎంపిటీసీ సమైక్య అధ్యక్షులు ఆదిమూలం సూర్యనారాయణ అన్నాబత్తుల అనుబాబు, తాటికాయల శ్రీనివాసరావు, యడ్ల ఏసు భాస్కరరావు, గిడ్డి ఆనందరావు. షేక్ దొరబాబు, అరిగెల సూరిబాబు, గుండాబత్తుల తాతాజీ, కర్రీ బాబురావు. కొమ్మూరి మల్లిబాబు, కోట రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మక చిత్రం

### ఆదరాభిమానాలు మరువలేనివి : హారిక



మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్: గోదావరి జిల్లాల్లో నిత్యం కనిపించే ఘటనలతో సందేశాత్మక చిత్రం కమిటీ కుర్రోళ్ళు నిర్మించానని మెగా బ్రదర్ నాగబాబు కుమార్తె నీహారిక పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన చిన్న చిత్రాల్లో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన కమిటీ కుర్రోళ్ళు చిత్రం యూనిట్ మండపేట లో సందడి చేసింది. విజయోత్సవ యాత్ర లో భాగంగా చిత్ర దర్శకుడు యధు వంశీ, నిర్మాత మెగా ప్రిన్సెస్ నిహారిక తో పాటు చిత్రం లో హీరోలుగా నటించిన 11 మంది కొత్త కుర్రోళ్ళు ఈ సినిమా ప్రదర్శిస్తున్న సప్తగిరి థియేటర్ కు గురువారం విచ్చేసారు. ఈ సందర్భంగా నీహారిక మాట్లాడుతూ చిత్రాన్ని ఇంతగా విజయవంతం చేసిన ప్రేక్షకుల ఆదరాభిమానాలు మరువలేనివి అన్నారు. దర్శకుడు వంశీ మాట్లాడుతూ తాను ఎంతో భావోద్వేగంతో రాసుకున్న ఈ కథ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. రిజర్వేషన్ లు కోసం తాను వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టే విధంగా చిన్నపాటి కథను రాసుకున్నానని పేర్కొన్నారు. తనకు కాంట్రవర్సీ చేసే ఉద్దేశ్యం ఎంతమాత్రం లేదని పేర్కొన్నారు.కథకు అవసరం కావడంతోనే సున్నితంగా ఈ అంశాన్ని ఎత్తుకున్నట్లు చెప్పారు. యూనిట్ సభ్యులను సప్తగిరి థియేటర్ యాజమాన్యం మల్లిపూడి గణేష్, ముత్యాల రామకృష్ణ లు దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ ఆకుల సుందరం, మల్లేశ్వరరావు, మెగా ఫ్యామిలీ యువత అధ్యక్షులు కొంతం నాగేంద్ర ప్రసాద్, మామిడాల మనోకృష్ణ, మోరం బాలాజీ, శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్ట్ 25 నుంచి జీ తెలుగు

## సరికొత్త సీరియల్స్

**ఇక నుంచి ప్రతిరోజూ.. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ప్రేక్షకులు తప్పక చూడండి!**




రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందు ండే జీ తెలుగు మరో సర్ప్రైజ్‌తో వస్తోంది. ప్రేక్ష కుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసా గుతున్న సీరియల్స్ ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్ట్ 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరెళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందునున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యధాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోంది జీ తెలుగు. థియేటర్స్ లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్‌స్టాప్ సీరియల్స్‌తో పాటు సరికొత్త సినిమాలను ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com